

# WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, సమాచారశాఖ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వృత్తి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528



జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం


## వరంగల్

గురువారం 05 సెప్టెంబర్ 2024

పేజీలు :8

హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం



**కరుడుగట్టిన పేదరికం..**

# ఆమె పరుగును ఆపలేక పోయింది

కాలుకు కట్టేందుకు షూ లేదు.. కాంస్యం పథకం సాధించింది.. - రైతు కూలీలైన తల్లిదండ్రులు పని చేస్తే గానీ పూటగడవని పరిస్థితి..

ఆ కేటగిరీలో తొలి పతకం గెలిచిన భారత అథ్లెట్ గా చరిత్ర - పారాలింపిక్స్లో 16కు చేరిన భారత్ పతకాలు

పారాలింపిక్స్ లో వరంగల్కు చెందిన జీవాంజి దీప్తి కాంస్యం కైవసం చేసుకుంది.

మహిళల 400 మీటర్ల టీ20 ఈవెంట్లో దేశానికి బ్రాంజ్ మెడల్ అందించింది.

పారాలింపిక్స్ చరిత్రలో ఈ కేటగిరీలో పతకం సాధించిన తొలి భారత అథ్లెట్ గా దీప్తి రికార్డు సృష్టించింది.

దీంతో ఇండియాకు వచ్చిన పతకాల సంఖ్య 16కు చేరుకున్నది.

15

వరంగల్ పరుగుల రాణి దీప్తి.. అవనీకి నిరాశ

## అధికార దుర్వినియోగం చేస్తున్న జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తరువాయి భాగం.!


అధికార దుర్వినియోగం చేస్తున్న జిల్లా కలెక్టర్ కార్యాలయం సిబ్బంది
తరువాయి భాగం వచ్చే శీర్షికలో...

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు04(ప్రజాజ్యోతి)**

మహబూబాబాద్ జిల్లా సమీకృత కార్యాలయంలో కలెక్టర్ కార్యాలయం అధికారి తనదే ఆధిపత్యం ఉండాలని, అందరూ నా మాట వినాలని,కుక్క తోకకు రాయి కడితే చక్కగోస్తదా అన్న చందంగా అందరికీ మరలా హుకుం జారిచేసినట్లు విశ్వసనీయ సమాచారం.జూనియర్ అసిస్టెంట్స్,ఆఫీస్ సబార్డినేట్స్,వాచ్ మేన్, కొంతమంది తన స్థాయికి మించిన అధికారులనే తేడా లేకుండా ఇలా అందరినీ వేదింపులకు గురిచేస్తున్నట్లు సమీకృత కార్యాలయ భవనంలోని అన్ని శాఖల కార్యాలయాల - మిగతా14లో

## కుమ్మరికుంట కట్ట కొట్టుకుపోయింది సారు...

- కట్ట కొట్టుకుపోయి దాదాపు 25 ఎకరాల పంట నష్టం
- దాదాపు 150ఎకరాల పారకానికి బంగం
- కట్ట పునరుద్దరించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన గ్రామస్థులు

**ఇనుగుర్తి సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి):** మండలంలోని రాముతండాకు చెందిన కుమ్మరికుంట కట్ట గత రెండు, మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి కుంట కట్ట తెగిపోయిం ది.కట్టకొ టుకుపోవడంతో దాదాపు 25ఎకరాల పంట నష్టం జరిగిందని,ఆ కుంటలో ఎప్పుడు నీరు నిల్వ ఉండటంతో 150 ఎకరాల పారకానికి కుంట దోహ దపడుతుందని ఆలాంటి కుంట యొక్క కట్ట కొట్టుకుపోవడంతో భారిగా పంట నష్టం జరిగిందని,పశువులకు దాహం తీర్చడానికి కుమ్మరికుంట కట్ట భాగ ఉపయోగపడేదని వెంటనే పునరుద్దరించపోతే తిరిగి యాసంగి




పంట పండించలేమంటు రాముతండ గ్రామస్థులు ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు

# గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో డీఎస్పీ సమావేశం



భూపాలపల్లి బ్యూరో సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి బుధవారం రోజు సమావేశం ఏర్పాటు చేశారు.అనంతరం డీఎస్పీ మాట్లాడుతూరాబోవు వినాయక చవితిని పురస్కరించుకొని మండల పరిధిలోగల గ్రామాల్లో వినాయక విగ్రహాలను పెట్టదలుచుకున్న కమిటీలు, ఆర్గనైజేషన్లు శాంతియుతంగా మరియు భద్రత వాతావరణం లో వినాయక చవితి మరియు నిమజ్జన కార్యక్రమాలను నిర్వహిం చుకోవాలని, అందరూ విధిగా సంబంధిత వెబ్ సైట్లో విగ్రహం ఎత్తు, నిమజ్జనం సమయం, తేదీ, ప్రదేశం మరియు ఇతర వివరాలతో సంబంధిత వెబ్ సైట్లో పొందుపరచాలని నిరంతరం విగ్రహ మండపం వద్ద ఇద్దరు పెద్దలు అందుబాటులో ఉండాలని సూచించారు ఎటువంటి డీజేలకు ఎర్మిషన్ లేదని, అలాగే మైకులు లేదా బ్యాండులు పెట్టదల్చుకుంటే కచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలని, రాత్రి సమయంలో పెద్ద పెద్ద సౌండ్ లు పెట్టవద్దని, ఇతర ఇతర విగ్రహ మండప నిర్వాహకులతో గొడవలు పెట్టుకోవద్దని, ఎటువంటి చిన్న సమస్య తలెత్తిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపినారు.

# చిన్నారి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న మండల ప్రధాన కార్యదర్శి పూస మధు.



రాయపర్తి మండలం సెప్టెంబర్ నాలుగు ప్రజాజ్యోతి.: రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారంరాయపర్తి మండలం కొండూరు గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ యువజన నాయకులు శాస్త్ర బోయిన దయాకర్ కుమారుని చి,, యశవంత్ మొదటి పుట్టినరోజు వేడుకలు అన్నారం దర్గా లో జరుగగా ఈ కార్యక్రమం కు హాజరై ఆశీర్వదించిన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,గ్రామ మాజీ ఉప సర్పంచ్ కొమ్ము రాజు,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి నెరెళ్ల మహేష్, మండల యూత్ నాయకులు పులి అంజయ్య,గ్రామ బి.సి. సెల్ అధ్యక్షులు రాచకొండ సోమయ్య,తదితరులు పాల్గొన్నారు.

## పాగుళ్లపల్లిలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ల చోరీ



కొత్తగూడ సెప్టెంబర్ 4(ప్రజాజ్యోతి) : కొత్తగూడ మండలం పాగుళ్లపల్లి గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ చోరికి గురైనది గ్రామానికి చెందిన బైరబోయిన మొగిలి, పోలబోయిన వెంకన్న,వ్యవసాయ పొలాల వద్ద పొలాలకు నీళ్లు పెట్టేందుకు రైతులు బోరు బావుల కోసం ఒక్కొక్క ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసుకున్నరు వాటి సహాయంతో సుమారు 60 ఎకరాలకు నీరు పారించవచ్చు. రైతులు ఉదయం పొలాల వద్దకు వెళ్లి చూడగా ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసంమై ఉన్నాయి . ఓ పక్కం వర్షం పడుతున్న అర్ధరాత్రి దొంగలు ట్రాన్స్ఫార్మర్లను పగల కొట్టి అందులో నుండి రాగి తీగలను అపహరించుకొని పారిపోయారు. ఒక్కొక్క ట్రాన్స్ఫార్మర్ లోని రాగి తీగల సుమారు 40 వేల రూపాయలు ఉంటుందని మరొక దానికి ప్రయత్నించగా రాకపోవడంతో ధ్వంసం చేశారని రైతులు తెలుపుతున్నారు. పోగుల్లపల్లి గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల దొంగతనాలు వరుస సంఘటనలతో రైతులు భయపడుతున్నారు ఇన్ని రోజుల నుండి వరస సంఘటనలు జరుగుతున్న నేటి వరకు దొరకకుండా దొంగలు వరుస సవాల్లు విసురుతున్నారు వీరిపైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వీరిని పట్టుకోవాలని రైతులు కోరుకుంటున్నారు

## భారీ వర్షాల వల్ల మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్**



గీసుగొండ,సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి):మండల పరిధిలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల గీసుకొండ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు, కా ర్యదర్శులు,ముఖ్య నాయ కులు, కా ర్యకర్తలు ప్రజలను అప్రమత్తం చేస్తూ వారికి సహాయ సహకారాలు అందించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ కోరారు.బుధవారం రోజున మండల కేంద్రంలో శ్రీనివాస్ మాట్లాడుతూ..మండల ప్రజలకు పలు సూచనలు చేశారు.పాతబ డ్డ(శిథిలావస్థ) ఇండ్లలో ఎవరైనా నివసిస్తున్నచో కొద్దిరో జులు మీకు తెలిసిన వారి ఇంట్లో నివాసం ఉండగలరనీ,కరెంటు స్తం భాల దగ్గరకు మరియు కరెంటు పనిముట్ల దగ్గరకు పోరాదనీ,ఎక్కడైనా చెట్లు విరిగిపడిన స్తంభాలు విరిగిపడిన కరెంటు వైర్లు తెగిపడిన వెంటనే విద్యుత్ అధికారులకు గ్రామ అధికారులకు సమాచారం ఇవ్వగలనీ, చెరువులు, వా ఒగులు పొంగిపొర్లుతుంటే వాటి పక్కన ఉన్న రోడ్లపైకి వెళ్ళరాదనీ,రోడ్డు పై వాహనాలలో వెళ్లేటప్పుడు చిన్నగా జాగ్రత్తగా వెళ్ళగలరనీ,సూచించారు.అనవసరంగా ఇంటి నుండి బయటికి రాకూడదని,వర్షం కురుస్తున్నప్పుడు చెట్ల కిందికి స్తంభాల కిందకి వెళ్ళరాదని పిడుగుపాటుకు గురి కాకూడదనీ సూచించారు.వర్షాల నేపథ్యంలో సహాయ సహకారాల కొరకు (98486 61006) నెంబర్లో సంప్రదించాలని ఒక ప్రకటనలో శ్రీనివాస్ కోరారు

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- టిఆర్ఎస్ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు**



పర్వతగిరి, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి) : తుఫాను వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టిఆర్ఎస్ మండల కన్వీనర్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు అన్నారు. అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పంటల సాగు చేస్తున్న రైతులకు తుఫాను తీరని విషాదం మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి అర్హులైన రైతులకు పరిహా రమందేల కృషి చేయాలన్నారు. ఇండ్లు కూలిన బాధితులకు అండగా నిలవాలని ఆయన డిమాండ్ చేశారు. పారాలింపిక్స్ లో ఫైనల్ కు క్వాలిఫై అయిన మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన జీవంజి దీప్తి పతకం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- దోమలు, ఈగలు,ఆహారం, నీటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల జాగ్రత్త గా ఉండా**

**- దోమల వృద్ధి వల్ల డెంగ్యూ, మలేరియా, గున్యా వంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది**

**- మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి**

**- రక్షిత మంచినీరు, కాచి చల్లార్చిన నీటిని తాగాలి**

**- మండల వైద్యాధికారి డాక్టర్ వి ఉదయ్ రాజ్**



పర్వతగిరి, సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి): పర్వతగిరి మండల ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వర్షాలు కురుస్తున్న కారణంగా సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి సూచిం చా రు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వి ఉదయ్ రాజ్ మాట్లాడుతూ మన ఇంటి పరిసరాల్లో ఉన్నటువంటి వస్తువులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ముఖ్యంగా దోమలు, ఈగలు,ఆహారం మరియు నీటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల పట్ల జాగ్రత్త గా ఉండాలి. దోమల వృద్ధి వల్ల డెంగ్యూ, మలేరియా, గున్యా వంటి విష జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంది. దోమలు ఇంట్లోకి రాకుండా తలుపులు, కిటికీలకు దోమతెరలు అమర్చుకోవాలి. ప్రతి శుక్రవారం ఇంటి లోని నీటి నిల్వలను పారబోసి, శుభ్రం చేసుకోవాలి. నిల్వ చేసుకునే నీటిపై మూతలు ఉంచాలి. పూల కుండీలు, టైర్స్, కూలర్స్,కొబ్బరి బోండాలు/చిప్పలు, ఇతర వాడని కంటైనర్లు లోని నీటిని పారబోయాలి. వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత కచ్చితంగా పాటించాలి.ఇంటి పరిసరాల్లో చెత్త చెదారం, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. రక్షిత మంచినీరు, కాచి చల్లార్చిన నీటిని తాగాలి. కలుషిత నీటిని త్రాగడం వలన వాంతులు, విరేచనాలు, కామెర్లు,టైఫాయిడ్ వచ్చే అవకాశం ఉంది. ఇంట్లో వండిన ఆహార పదార్థాలు వేడిగా తినాలి. ఆహార పాత్రలపై మూతలు సరిగా ఉంచాలి. బయట ఆహారం తినకుండా ఉండడం మంచిది. ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి తగు చికిత్స పొందాలి అని మండల ప్రజలకు తెలియజేశారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం

తొర్రూరు,సెప్టెంబర్4 (ప్రజాజ్యోతి) : క్తదానం మరొకరికి ప్రాణదానమని వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ ప్రొద్దుటూరు గౌరీ శంకర్ అన్నారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వాసవి వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ కే రవిచంద్రన్ ఆదేశాల మేరకు వాసవి క్లబ్స్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో స్థానిక సాయి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీజియన్ చైర్మన్ ప్రొద్దుటూరు గౌరీ శంకర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో 34 యూనిట్ల బ్లడ్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ గౌరీ శంకర్ మాట్లాడుతూ రక్తదానం మరొకరికి ప్రాణమా అవుతుందని ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని సూచించారు. క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారోత్సవాల సందర్భంగా, క్లబ్ ఆధ్వర్యంలో హోమ్ లో ఉన్న అనాథ పిల్లలకు నిత్యవసర సరుకులు ల్యాప్కిన్ పాడ్స్ పుస్తకాలు, అనాథాశ్రమానికి మూడు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేయడం జరిగింది అని తెలిపారు. సాయి మల్టీ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ స్వరూప్ కుమార్ రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ తొర్రూర్ అధ్యక్షులు




బీజ్జాల అనిల్ కుమార్ , ప్రధాన కార్యదర్శి చౌడవరపు రాము, వాసవి క్లబ్ సరస్వతి తొర్రూర్ అధ్యక్షులు మచ్చ సోమయ్య , వాసవి క్లబ్ సిల్వర్ స్టార్ కె సి జీ ఎఫ్ అన్నపూర్ణ ,తొర్రూర్ అధ్యక్షులు మచ్చా సురేష్ వాసవి క్లబ్ కపుల్స్ తొర్రూర్ అధ్యక్షులు కొమరవెల్లి లింగమూర్తి, వాసవి క్లబ్ వనిత తోరూర్ అధ్యక్షులు దారం గాయత్రి, వాసవి క్లబ్ చత్రపతి శివాజీ యూత్ తొర్రూర్ అధ్యక్షులు దాస సాయి తేజ , వివిధ క్లబ్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెరువుల అభివృద్ధికి కృషి

తొర్రూరు, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి) : చెరువుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని నీటిపారుదల శాఖ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని వెలికట్ట గ్రామ ఊర చెరువు కరకట్ట బలహీనంగా ఉండి ప్రమాదకరంగా మారడంతో స్థానికుల సూచన మేరకు ఇరిగేషన్ శాఖ సిబ్బంది బుధవారం చెరువు కరకట్ట మరమ్మతు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూచెరువులు కర్షకుల కల్పతరువులని, ఆయకట్టుకు ఆయువుపట్టు చెరువులని తెలిపారు. చెరువు కరకట్ట బలంగా ఉంటే భూగర్భ జలాల వృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల చెరువుల కరకట్టలు ప్రమాదం అంచున ఉన్నాయని, వాటి బలోపేతానికి కృషి చేస్తున్నామని తెలిపారు. చెరువు కట్టలు తెగితే విలువైన నీరు వాగులు, వంకల పాలవుతుందని తెలిపారు. చెరువు కట్టలను శాస్త్రీయంగా బలోపేతం చేస్తామని, చెరువులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నరసయ్య, పంచాయతీ కార్యదర్శి కోల ప్రభు, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఓబిసి




కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, నాయకులు కొమ్ము సోమన్న, కొమ్ము ప్రభాకర్, కొమ్ము కృష్ణ, కొమ్ము మల్లేష్, వీఆర్ఏ వెంకన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి : ఎబివిపి

నర్సంపేట/ప్రజాజ్యోతి : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వరంగల్ జిల్లా నర్సంపేట ఆధ్వర్యంలో పట్టణంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎబివిపి నర్సంపేట పట్టణ కార్యదర్శి రాకం రాకేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసింది అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు, అలాగే రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రి ఎవరో రేవంత్ రెడ్డి చెప్పాలని, ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు రాష్ట్రంలో మద్యం శాఖకు మంత్రి ఉన్నాడు కానీ విద్యా శాఖకు మంత్రి లేదు అని మండి పడ్డారు, ఎన్నికల ముందు విద్యార్థులకు, రాష్ట్ర ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి విద్యార్థులు ఓట్లు దండుకొని రేవంత్ రెడ్డి గద్దెను ఎక్కారని అన్నారు, రాష్ట్రంలో 7000 కోట్ల స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ లో ఉన్నాయని అన్నారు, విద్యారు అకౌంట్లో ఒక్క రూపాయి వేసిన పాపన పోలేదు అని అన్నారు ఎప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకొని వెంటనే విద్యా శాఖ మంత్రిని నియమించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఉదయ్,అరుణ్,వెంకటేష్,సాయితేజ తదితరులు పాల్గొన్నారు.




## ఆదివాసీ గోండ్ మహిళపై అత్యాచారం,హత్య చేయబోయిన నిందుతుడిపై పోక్సో,SC/ST అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం-దెబ్బ" డిమాండ్

కొత్తగూడ సెప్టెంబర్4(ప్రజాజ్యోతి):తెలంగాణ రాష్ట్రం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా దేవగూడ కు చెందిన ఆదివాసీ మహిళ వయసు 45 సం.. జైనూరు కి పని నిమిత్తం వెళ్లి అక్కడి నుండి ఆమె తల్లి గారి ఊరు అయిన సోయం గూడ కు వెళ్ళడానికి జైనూర్ సోనుపటెల్ గూడ కు చెందిన ఆటో డ్రైవర్ షేక్ ముగ్దుమ్ అనే వ్యక్తి యొక్క ఆటోలో ఎక్కి వెళ్తున్న క్రమంలో రాఘవ పూర్ దాటిన తర్వాత ఆటో డ్రైవర్ బాలత్కరం చేయడానికి ప్రయత్నించగా ఆమె కేకలు వేయడంతో ఆమెను ఒదిలి వేసి ఈ విషయం ఎక్కడ బయట పెడుతుందో అని అనుమానించి ఆమెను చంపాలన్న ఉద్దేశ్యంతో కర్రతో కొట్టగా తను స్పృహ కోల్పోయింది .స్పృహ తప్పి పడిపోగా చనిపోయిందని భావించి రోడ్డు మీదనే పడేసి ఆక్సిడెంట్ గా అనుకుంటారని వెళ్లి పోయాడు.అటుగా వెళ్తున్న కొందరు చూసి ఆమెను హాస్పటల్ కు తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ హాస్పటల్ లో చికిత్స పొందుతూ స్పృహ లోకి వచ్చిన మహిళ జరిగిన విషయాన్ని తన కుటుంబం&బంధువులతో చెప్పింది.మహిళలకు రక్షణ గా ఎన్ని చట్టాలు ఉన్న వారిపై ఇలాంటి సంఘటనలు ఆగడం లేదు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ మహిళలపై ఎక్కడో చోట ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఇంతటి దారుణానికి పాల్పడిన ఆటో డ్రైవర్ షేక్ ముగ్దుమ్ పై పోక్సో,SC,ST అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని,సంఘటనలో బాధింపబడిన ఆదివాసీ గోండు మహిళకు న్యాయం చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" డిమాండ్ చేస్తుంది.కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ , రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్క యాదగిరి , తుడుం దెబ్బ నాయకులు మల్లెల సారయ్య,సువర్ణపాక వెంకట రత్నం, వట్టం శ్రీను బాబు, మంకిడి సతీష్ ,ఈర్పరవి ,పెనక సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్గ్ కార్ట్ బండ్లు పంపిణీ



పర్వతగిరి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) : పర్వతగిరి మండల కేంద్రం లో ఆడేపు శశిరేఖ కృష్ణ, చిన్నపెల్లి కుమార్ కు నేషనల్ ఎగ్గ్ కో ఆర్డ్ నేషన్ కమిటీ అధ్యక్షుడు పర్వతగిరి ముద్దుబిడ్డ ఎర్రబెల్లి ప్రదీప్ రావు సహకరంతో ఎగ్గ్ కార్ట్ బండ్లు ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎగ్గ్ కార్ట్ బండ్లను మాజీ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, రైతు కోఆర్డినేటర్ జూలపెల్లి దేవేందర్ రావు, బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకటేశ్వర్లు,బూర శ్యామ్, బోట్ల శ్రీకాంత్, బోట్ల భాస్కర్, అర్షం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్రాలు తయారు చేసే ఘరానా ముఠా అరెస్ట్

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) : వరంగల్ తాహసిల్దార్ కార్యాలయంలో వడ్డీ వ్యాపార లైసెన్స్ రెన్యువల్ గురించి నకిలీ స్టాంపులు, ఫోర్జరీ సంతకాలతో తయారుచేసిన ధ్రువపత్రాలు సమర్పించిన వ్యక్తిని, నకిలీ పత్రాలు తయారు చేసే ముఠాను మట్వాడ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. బుధవారం వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ మట్వాడ ఇన్స్పెక్టర్ గోపి తో కలిసి విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. వరంగల్ ఎనుమాముల ప్రాంతానికి చెందిన పస్తం సతీష్ అనే వ్యక్తి తన వడ్డీ వ్యాపార లైసెన్స్ రెన్యువల్ గురించి వరంగల్ తహసిల్దార్ కార్యాలయంలో నకిలీ పత్రాలతో దరఖాస్తు చేయగా అట్టి గత సర్టిఫికెట్లను పరిశీలించిన తహసిల్దార్ అవి నకిలీవిగా గుర్తించి మట్వాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. అందులో భాగంగా నేరస్థుడైన పస్తం సతీష్, దేశాయిపేటకు చెందిన జూలూరి చక్రపాణి వ్యక్తి ఇంటి వద్ద ఉన్నాడనే సమాచారం మేరకు అక్కడికి వెళ్లి పస్తం సతీష్ ను పట్టుకొని విచారించగా, సదరు పస్తం సతీష్ గత కొంతకాలంగా వడ్డీ వ్యాపారం చేస్తు తన దాని లైసెన్సు రెన్యువల్ గురించి జూలూరి చక్రపాణినీ ఆశ్రయించగా, అతను తహసీల్దార్ తో సంబంధం లేకుండా సర్టిఫికెట్ ఇప్పిస్తానని తెలిపి కొత్తవాడకు చెందిన గోవిందు సతీష్ కుమార్ వద్దకు తీసుకొని వెళ్ళాడు. గోవిందు సతీష్ కుమార్ చాలా ఏళ్లుగా జూలూరు చక్రపాణి, మాన్యం సిద్ధయ్యలు ద్వారా నకిలీ సర్టిఫికెట్ కావాలనే వారికి తయారుచేసి ఇస్తున్నాడు. గతంలో గోవిందు సతీష్ మండి బజారుకు చెందిన ఖాజా మహమ్మద్ అజారుద్దీన్ కు, ఖాజీపేటకు చెందిన సయ్యద్ సాబీర్ మరియు మాకుల దామోదర్ కు తహసిల్దార్ సంతకాలను ఫోర్జరీ చేసిన ఫ్యామిలీ సర్టిఫికెట్లను ఇచ్చాడు. ఎనుమాములకు చెందిన కాశెట్టి కమలాకర్, సిరంగి రమేష్ లకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాను ఫోర్జరీ చేసి తయారుచేయించి ఇచ్చాడు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులకు కూడా గత కొన్ని సంవత్సరములుగా గోవిందు సతీష్ కుమార్ ఫోర్జరీ చేసిన సర్టిఫికెట్లను ఎక్కువ డబ్బులకు అమ్ముకుంటున్నాడు. ఈ క్రమంలో పస్తం సతీష్ పై కేసు నమోదు చేయగా, గోవిందుల సతీష్ కుమార్ దగ్గర సర్టిఫికెట్లు పొందిన అందరూ కలిసి కేసు విషయమై మాట్లాడడానికి గోవిందు సతీష్ కుమార్ ఇంటి వద్దకు బుధవారం రాగ పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి ఖాజీపేట తాహసిల్దార్ పేరుతో ఉన్న




రబ్బర్ స్టాంపు ముద్ర, హనుమకొండ జిల్లా అనే రబ్బర్ స్టాంప్ ముద్ర, వరంగల్ తహసిల్దార్ కు సంబంధించిన రబ్బర్ స్టాంప్ ముద్ర, తాహసిల్దార్ ఆఫీస్ కు సంబంధించిన రౌండ్ సీల్ లను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో గోవిందు సతీష్ ఇట్టి ఫోర్జరీ డాక్యుమెంట్లను తయారు చేయడానికి హనుమకొండ టైలర్ స్ట్రీట్ కు చెందిన సముద్రాల కిరణ్ కుమార్ అనే వ్యక్తి దగ్గర గత 15, 16 సంవత్సరముల క్రితం రబ్బరు స్టాంపులు తయారు చేయించి వాటిని ఉపయోగించి ఫోర్జరీ డాక్యుమెంట్లను తయారు చేస్తున్నాడు. మొత్తంగా ఇట్టి నేరం చేయడంలో భాగస్వాములైన ఎనిమిది మంది నేరస్తులైన పస్తం సతీష్, జూలూరి చక్రపాణి, గోవిందు సతీష్, మహమ్మద్ అజారుద్దీన్, సయ్యద్ సాబీర్, మాకుల దామోదర్, కాసెట్టి కమలాకర్ ను అరెస్టు చేశారు. నకిలీ రబ్బరు స్టాంపులు తయారు చేసి గోవిందు సతీష్ కుమార్ కు ఇచ్చిన హనుమకొండ టైలర్ స్ట్రీట్ కు చెందిన సముద్రాల కిరణ్ కుమార్ ను కూడా అరెస్టు చేశారు. సిద్దయ్య మీద విచారణ కొనసాగుతుంది. ఇట్టి నేరానికి పాల్పడిన నిందితులను సకాలంలో అదుపులోకి తీసుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డీసీపీ ఏం ఎ భారి, అడిషనల్ డీసీపీ(అడ్మిన్) రవీందర్, వరంగల్ ఎసిపి నందిరాం నాయక్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ ఏం అబ్బయ్య, మట్వాడ ఇన్స్పెక్టర్ గోపి, ఎఎఓ సల్మాన్ పాషా, క్రైమ్ ఎస్ఐ సంపత్ కుమార్, ఎఎస్సై లు తిరుపతి, అశాబి, హెడ్ కానిస్తేబుల్లు మహమ్మద్ అలీ, రవి కుమార్, వేణుగోపాల్, జంపయ్య, కానిస్టేబుల్ నరసింహ మరియు మట్వాడ ఎస్ఐ విఠల్, లచ్చయ్య, ఎఎస్ఐ చంద్రమౌళి, కానిస్టేబుళ్లు అలీ, తిరుపతి, హరి, ఓమన్ పోలీసులు విజయ, స్రవంతి, భాగ్య, శాహిన లను వరంగల్ పోలిస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అభినందించారు.

# సవారు లచ్చమ్మ గుడికి 30 వేల విరాళం అందించిన ఎస్ఆర్ఆర్ అధినేత.






### పేదలకు సహాయం చేయడం సంతోషకరం

### ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.

రాయపర్తి మండలం సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి.:గుడికి 30 వేల రూపాయల విరాళం అందజేత.ఆపదలో ఉన్నవారికి,సహాయం కోసం ఎదురుచూస్తున్న వారికి ఎప్పుడైనా సహాయం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఎస్.ఆర్.ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం రాయపర్తి మండలంలోని గట్టికల్ గ్రామంలో సవారు లచ్చమ్మ గుడికి 30,000/- వేల రూపాయలను విరాళంగా అందజేశారు. అనంతరం గుడిలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి భావాన్ని పెంపొందించుకోవాలి అన్నారు. తాను రాయపర్తి మండలం మైలారం గ్రామ వాసిగా తాను సంపాదించిన ఆస్తిలో ఎస్ .ఆర్. ఆర్ స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలకు పాటు విరాళాలను ఇస్తూ ,పేద వారి కష్టాలలో పాలుపంచుకుంటూ తన వంతు ఆర్థిక సహాయంతో పాటు వారికి కావలసిన పనులను తన స్వచ్ఛంద సంస్థ ద్వారా చేస్తున్నామని తెలిపారు .తాను సంపాదించిన ఆస్తిలో సేవా కార్యక్రమంలో ఖర్చు పెట్టడం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం మండలంలోని రాగన్నగూడెం,తిర్మలాయపల్లి గ్రామాలలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చిక్కుడు ఎల్లయ్య, మచ్చ రామక్క కుటుంబాలను పరామర్శించి నిత్యవసర వస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో.లేతకుల మహేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కోల సంపత్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ముద్రబోయిన వెంకటేశ్వర్లు, సరికొండ కృష్ణారెడ్డి, గబ్బెట బాబు,స్థానిక నాయకులు గ్రామస్తులు లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీజన్ జేఏసీ జాక్ జిల్లా చైర్మన్ గా తిప్పరాజు రాజు



మొగుళ్లపల్లి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి :మొగుళ్లపల్లి విద్యుత్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ టీజీ ఎన్పీడీసీఎల్ ఆర్టిజన్ జేఏసీ భూపాలపల్లి జిల్లా చైర్మన్ గా తిప్పరాపు రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ రోజు ఆర్టీజన్ కార్మికులు యూనియన్లకు అతీతంగా భూపాలపల్లి డివిజన్ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్టీజన్ జిల్లా జేఏసీ ఏర్పాటు చేసుకున్నారు. జిల్లా కమీటీ చైర్మన్ గా తిప్పారపు రాజు, జిల్లా కన్వీనర్ గా మోత్కూర్ కోటి లు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.అనంతరం నూతనంగా ఎన్నికైన తిప్పరపు రాజు, మోత్కూరి కోటి లు మాట్లాడుతూ విద్యుత్ శాఖలో సుమారు 20సంవత్సరాల నుండి సంస్థను నమ్ముకుని 19615 మంది కార్మికులు ఆర్టిజన్ గా డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్నారని వీరికి గత ప్రభుత్వం రెగ్యులర్ పేరుతో మోసం చేసిందని ఆర్టీజన్ గా డిపార్ట్మెంట్ గుర్తించింది కానీ పూర్తి స్థాయి రెగ్యులర్ చేయలేదని వీరికి అర్హతను బట్టి ఏపీఎస్ఈబి సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని మేనేజ్మెంటును డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీజన్ కార్మికులు ఎల్ రాజయ్య, కోసరి భాస్కర్, దాస్యపు స్వామి, తిప్పారపు శ్రీనివాస్, కొత్తూరి మధు వడ్డేపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



మొగుళ్ళపల్లి సెప్టెంబర్ 4 ప్రజాజ్యోతి: మొగుళ్లపల్లి పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగులపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ములకలపల్లి గ్రామానికి చెందిన ఆషాడపు ఐలుమల్లు గత కొంతకాలంగా షుగర్ వ్యాధితో బాధపడుతుండగా తన ఎడమ కాలుకు గాయమై సర్జరీ చేసి కాలు తీసివేశారు. అప్పటి నుండి నడవలేని స్థితిలో ఉండగా జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో మంగళవారం 12 గంటలకు పురుగుల మందు తాగి నరుగులు కక్కుతుండగా తన భార్య గమనించి చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం ఐదు గంటలకు చనిపోయాడని కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి అశోక్ తెలిపారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు



హనుమకొండ, కమలాపూర్ సెప్టెంబర్ 04( ప్రజాజ్యోతి) : కమలాపూర్ మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పింగళి ప్రదీప్ రెడ్డి & సిసిఎస్ ఏసిపి ప్రశాంత్ రెడ్డి గార్ల, తండ్రి జగన్మోహన్ రెడ్డి గారి దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ గారు, మాజీ కార్పొరేషన్ చైర్మన్ లు ఎర్రోళ్ల శ్రీనివాస్ గారు, వాసుదేవ రెడ్డి గారు, నాగుర్ల వేంకటేశ్వర్లు గారు..

## కట్టు కాలువను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వర్ధన్నపేట సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి):వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు బండవతపురములో ఉన్న కట్టు కాలువ ద్వారా వర్ధన్నపేట కోనాపురం చెరువులోకి రావలసిన నీరు కట్ట తెగడం ద్వారా వృధాగా పోతున్న నీరును పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో వెళ్లి పరిశీలించారు. కట్టు కాలువను పరిశీలించి ఎమ్మెల్యే కి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ బండవతపురం మాజీ సర్పంచ్ సాయికుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు దశరథం, గుంటి కుమారస్వామి, మాజీ జెడ్పిటిసి పాలకుర్తి సారంగపాణి,జక్కుల రాములు, చిన్నాల రాజు, దామెర రాజు, బొజ్జల బిక్షపతి, నక్క రమేష్, నక్కరాజు, నక్క కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు పెంకుటిల్లు నేలమట్టం



గంగారం సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి) : వారం రోజుల నుండి రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల వలన గంగారం మండలంలోని కోమట్లగూడెం గ్రామానికి చెందిన కాసుల సారయ్య పెంకుటిల్లు బుధవారం ఉదయం కురిసిన వర్షాలకు పెంకుటిల్లు నేలమట్టం అయినది ప్రమాదవశాత్తు ఇంట్లో ఎవరూ లేకపోవడం వలన ప్రమాదం తప్పినది ఎవరికీ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు వెంటనే పై అధికారులు స్పందించి నాకు న్యాయం చేయగలరని కాసుల సారయ్య వేడుకుంటున్నారు

## తిరుమలయా పెల్లిలో బాలికల హాస్టల్ను పరిశీలించిన ఎస్.ఆర్.ఆర్ అధినేత.



పర్వాటి శ్రీనివాసరెడ్డి

రాయపర్తి మండలం సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి.:కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్ ను సందర్శించిన ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఎన్నో సేవ కార్యక్రమాలు చేస్తున్న ఎస్ .ఆర్. ఆర్ ఇన్ఫ్రా సంస్థ రాయపర్తి మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్ కు ముద్రబోయిన వెంకటేశ్వర్లు చొరవతో ఇదివరకే ఆర్వో వాటర్ ప్లాంట్ కు, మరియు మోటార్, స్టార్టర్ సంబంధించి ఆర్థిక సాయం చేయడం జరిగింది. బుధవారం దాని పనితీరును పరిశీలించి, అలాగే హాస్టల్ లోనే వంటగది ని, తరగతి గదులలో పిల్లలతో మీ మంచి నీటి సమస్య తీరిపోయిందా, బాగా చదువుకోవాలి అంటూ వివరాలు తెలుసుకోవడం జరిగింది. పిల్లలు, హాస్టల్ సిబ్బంది, పరు పాటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# అధిక వర్షాల కారణంగా పంటలలో ఉధృతమయ్యే చీడపీడలు - నివారణ

**- జిల్లా వ్యవసాయ అధికారి కె అనురాధ**



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) : వరంగల్ జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న అధిక వర్షాల వల్ల వివిధ పంటలలో కొన్ని రకాల చీడపీడలు ఆశించే అవకాశం ఉంది. వరంగల్ జిల్లాలో అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్న పంటలైన వరి, ప్రత్తి మరియు మొక్క జొన్న వంటి పంటలలో ప్రస్తుతం వున్న పంట దశలో కొన్ని రకాల చీడపీడలు ఆశించే అవకాశం ఉంది.వరి : ప్రస్తుతం వరి పంట దుబ్బు చేసే / కట్టే దశ నుండి అంకురం /చిరుపొట్ట దశలో ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితులలో వరి పంటలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు ఎక్కువగా ఆశించే అవకాశం వుంది. బ్యాక్టీరియా ఎండాకు తెగులు వ్యాప్తి నివారణకు కాపర్ హైడ్రాక్సైడ్ 400 గ్రా. మరియు స్ట్రెప్టో మైసిన్ సల్ఫేట్ 60 గ్రా.లు ఒక ఎకరానికి పిచికారి చేయాలి. అలాగే తెగులు లక్షణాలు తొలిదశలో గుర్తిస్తే నత్రజని ఎరువును వేయడం తాత్కాలికంగా ఆపాలి. ఆఖరి దఫాగా పోటాష్ ఎరువును వేయాలి. అలాగే కాపర్ శిలీంద్ర నాశినులను పూత దశలో వున్న వరి పంటలో పిచికారి చేయరాదు. ప్రస్తుతం వరి పంటలో అక్కడక్కడ అధిక గాలులు వీచడం మరియు వర్షాలు పడడం వలన పంట పసుపు రంగు మారడం మరియు కొనల నుండి తెల్లటి చారలు ఏర్పడడం క్షేత్రస్థాయిలో గమనించడమైనది. ఇలాంటి పరిస్థితుల లో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వర్షాలు తగ్గిన తర్వాత పైపాటుగా ఎరువులను వేసినట్లయితే వరి పంట ఆరోగ్యంగా పెరుగుతుంది.ప్రత్తి: ప్రత్తి పంటలో నీరు నిల్వ ఉండకుండా కాలువలు చేసి బయటకు తీయాలి. నీరు నిల్వ ఉంటే మొక్కలు చనిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా ప్రత్తి పంటలో అధిక వర్షాల వలన ఎండు తెగులు ఆశించే అవకాశం ఉంది. తెగులు వ్యాప్తిని నివారించడానికి కార్బండాజిమ్ 1గ్రా. ఒక లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళ వద్ద పంపు నాజిల్ తీసి తెగులు ఆశించిన మొక్కలతో పాటుగా ఆరోగ్యంగా ఉన్న మొక్కల మొదళ్ళ వద్ద పోయాలి. ప్రత్తిలో ఆకు మచ్చ తెగుళ్లతో పాటుగా కాయకుళ్ళు తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. ముఖ్యంగా అధిక వర్షాలు, చిరుజల్లులు, గాలిలో తేమశాతం ఉన్నప్పుడు ప్రత్తి లో తెగుళ్ళ అధికంగా ఆశిస్తాయి. ప్రధానంగా కాయకుళ్ళు తెగులు ఆశించినట్లయితే దిగుబడులపై గణనీయమైన ప్రభావం చూపుతుంది. అలాగే ఆకుమచ్చ తెగుళ్ళతో పాటుగా ఆల్టేనేరియా ఆకుమాడు మరియు కాండం మాడు తెగులు కూడా సమస్యాత్మకం అయ్యే అవకాశం ఉంది. వీటి నివారణకు కార్బండాజిమ్ మరియు మాంకోజెబ్ 500 గ్రా. లేదా ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ మరియు టెబుకోనజోల్ 80 గ్రా. ఒక ఎకరానికి పిచికారి చేయాలి. కాయ కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సి క్లోరైడ్ 600 గ్రా. మరియు స్ట్రెప్టో మైసిన్ సల్ఫేట్ 60 గ్రా. ఒక ఎకరానికి పిచికారి చేయాలి.మొక్కజొన్న : మొక్కజొన్న అధిక నీరు అసలు తట్టుకోలేదు, కాబట్టి లోతైన కాలువల ద్వారా నీటిని బయటికి తీసివేయాలి. అధిక వర్షాల నుండి పంట తొందరగా కోలుకోవడానికి ఎకరాకు 20 కిలోల మ్యూరట్ పొటాష్ వేసుకోవాలి. రైతాంగం అంతా ఈ సూచనలు సలహాలు పాటించి అధిక దిగుబడులు పొందగలరని వరంగల్ జిల్లా వ్యవసాయ అధికారి కె అనురాధ జిల్లా రైతాంగాన్ని కోరనైనది.

# నష్టపోయిన రైతుల దరఖాస్తుల స్వీకరణ

**- భూక్య మహేందర్ నాయక్.మండల వ్యవసాయ అధికారి**



ఇనుగుర్తి సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీగా కురిసిన వర్షాలకు ఇనుగుర్తి మండల కేంద్రంలో దేశంలోనే అత్యధిక వర్షపాతం నమోదు అయిన విషయం అందరికీ తెలిసిందే.ఎడతెరిపి లేకుండా రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు ప్రాంతాల్లో పంట పొలాలు వరద ప్రవాహానికి కొట్టుక పోయి రైతుకు తీరని అకాల లోటును మిగిల్చాయి.వర్షం కారణంగా నష్టపోయిన పంట పొలాలను మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ బుధవారం రోజున క్షేత్రస్థాయిలో సందర్శించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ మండలంలో 675 ఎకరాల మేర పంట పొలాలు వర్షం కారణం వల్ల నష్టపోయాయని అంచనా వేశామని అన్నారు.పంట నష్ట పోయిన రైతులందరికీ విధిగా నష్టపరిహారాన్ని అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.పంట పొలాలు నష్టపోయిన రైతులందరూ తమ ఆధార్ కార్డు,బ్యాంక్ పాస్ బుక్,పట్టా పాస్ బుక్ జిరాక్స్ కాపీలను దరఖాస్తు ఫారానికి జతరపరిచి మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలి

## తొర్రూరు ఎస్సై గొలముడి ఉపేందర్



తొర్రూరు, సెప్టెంబర్ 4 ( ప్రజా జ్యోతి ):పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని తొర్రూరు ఎస్సై గొలముడి ఉపేందర్ అన్నారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను ఎస్సై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులు కలిసితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. రసాయనాలతో కూడిన విగ్రహాలు పూజించి జలాశయాల్లో నిమజ్జనం చేయడం వల్ల కాలుష్యానికి గురై జలాల్లో నివసించే జీవరాసులు మనుగడ కష్టమవుతుందని తెలిపారు. అనంతరం మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్, ప్రభుత్వ కళాశాల అధ్యాపకుడు మర్శకట్ల అనిల్, టీయూడబ్ల్యూజే 143 ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు దేవరకొండ క్రిష్ణ ప్రసాద్ లు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాజేష్, చరణ్, రాజు, సాయి, ఓంజీ, నందీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే

- గుంటుచెరువు సమీపంలోని బ్రిడ్జిని,సీతారాంపురం వెళ్ళె రోడ్డు మార్గంలోని బ్రిడ్జిని పరిశీలించిన ఎమ్మెల్యే
- మరమత్తు పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు
- ఇనుగుర్తి,నాగారం వరద ప్రభావిత ప్రాంతాలలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన





ఇనుగుర్తి సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి):మండలంలో దేశంలోనే అత్యధిక వర్షపాతం నమోదై గత రెండు మూడు రోజులుగా భారిగా వర్షాలు కురువడంతో వాగులు వంకలు పొంగి పోర్లాయి.వరద ప్రభావంతో ఇనుగుర్తి నుండి అన్నారం వెళ్ళె బ్రిడ్జి కుంగిపోయింది.ఇనుగుర్తి నుండి సీతారాంపురం వెళ్ళె రోడ్డు మార్గంలోని బ్రిడ్జి కొట్టుకుపోవడంతో "కొట్టుకుపోయిన బ్రిడ్జి భయాందోళలో గ్రామస్తులు"అనే శీర్షికను ప్రజా జ్యోతి దిన పత్రిక ప్రచురించడంతో బుధవారం ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ సంఘటన స్థలాలను పరిశీలించారు.లాలుతండ సమీపంలోని బ్రిడ్జిని,సీతారాంపురం వెళ్ళె రోడ్డు మార్గంలోని బ్రిడ్జి మరమత్తు పనులను చేపట్టాలని ఉప ఇంజనేరింగ్ అధికారి కి చరవాణి ద్వారా తెలిపారు.అనంతరం చిన్న నాగారం గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి రైతులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



టేకుమట్లసెప్టెంబం4ప్రజాజ్యోతిన్యూస్:మండలంలోనివివిధగ్రామాల కు చెందిన కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ లబ్ధిదారులకుజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సత్యనారాయణరావు మాట్లాడుతూ పేద ప్రజలకుఎంతోఅండగా కళ్యాణలక్ష్మిపథకం నిలుస్తుందనిఅన్నారు. ప్రజాప్రభుత్వంలో నేరుగాల బ్ధిదారులకే సంక్షేమపథకాలు అందుతుందన్నారు. రాష్ట్రంలోనిఅన్ని వర్గాల ప్రజలకు అండగానిలవడమే సీఎంరేవంత్ రెడ్డి ప్రభుత్వలక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయలక్ష్మి,ఎంపీడీవో అనిత,మాజీ జెడ్పిటిసిపులి తిరుపతిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుకోటగిరి సతీష్ గౌడ్,జిల్లా ప్రధానకార్యదర్శులు వైనాలరవీందర్,జిల్లా యువజనకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండశ్రీకాంత్ జిల్లా నాయకులుకత్తి సంపత్,కోయల చిరంజీవి,తోట గట్టయ్య,మాదం కొమురయ్య,దసారపు సదానందం,శాస్త్రాల కిరణ్, వంగ నరేష్, పెరమండ్ల క్రాంతి, విగ్నేష్,రమేష్, సమ్మయ్య,కుమార్, స్వామి రావు,సంపత్ రావు,మొగిలి, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రునికి ఆర్థిక సాయం అందించిన ఎస్ ఐ




చిట్యాల( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్ 4:,కలసి చదువుకున్న తోటి మిత్రుడు కట్ల కుమార్ వారి తండ్రి కట్ల సమ్మయ్య గత నెల 26న అనా రోగ్యంతో పరమావధించగా శోక సంద్రంలో ఉ న్న తన మిత్రుడు చూసి 2000 ఎస్ఎస్సి బ్యాచ్ చెందిన కొంక అశోక్ ప్రస్తుతం వరంగల్ జిల్లా దామర మండలంలో ఎస్సైగా నిర్వహిస్తూన్నాడు. బుధవారం తన తోటి స్నేహి తుల ఆధ్వర్యంలో ఆర్థిక సాయంగా 50 కిలోల బియ్యాన్ని ఐదువేల నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో పోతుగంటి శ్రీధర్, జెట్టి కుమార్ ,ఉప్పుల కిరణ్, చిలుముల రాజేంద ర్, పిట్టల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు

## కల్య లోని పాల్కురికి సోమనాథ సమాధిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తాం

కర్ణాటక పర్యాటక శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ వ్యక్తిగత కార్యదర్శి మహంతేశ్ బీరాదార్



పాలకుర్తి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి): –కర్ణాటక రాష్ట్రం కల్యాలోని పాల్కురికి సోమనాథ సమాది ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయనున్నట్లు కర్ణాటక పర్యాటక శాఖ మంత్రి హెచ్‌కే పాటిల్ వ్యక్తిగత కార్యదర్శి మహంతేశ్ బీరాదార్ తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు మంగళవారం కర్ణాటక రాష్ట్రం రామనగర జిల్లా మాగడి తాలూకా కల్య గ్రామంలోని పాల్కురికి సోమనాథ సమాధిని మహంతేష్ సందర్శించారు. తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుడు సమాధి పొందిన ప్రదేశం కల్య. పాల్కురికి సోమనాథుడు బసవ పురాణాన్ని తెలుగులో రచించిన విషయం అందరికి విదితమే. కర్ణాటకకి చెందిన సామాజిక – ఆధ్యాత్మిక తత్వవేత్త .బసవన్న పౌరాణిక జీవిత చరిత్రను పాల్కురికి సోమనాథుడు బసవ పురాణం పేరిట తెలుగులో రాసిన విషయం విదితమే.ఈ సందర్శన వివరాలను మంత్రికి నివేదిక అందజేస్తానని మహంతేశ్ మీడియాకు తెలిపారు. పాల్కురికి సోమనాథుడి సమాది అభివృద్ధిపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రత్యేక శ్రద్ధ కనబరిచారని అన్నారు. పాల్కురికి సోమనాథ కవి తెలంగాణలో జన్మించినందున తెలంగాణ ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డితో మాట్లాడాలని సిద్ధరామయ్య భావిస్తున్నారని తెలిపారు. తొందరలోనే హెచ్‌కే పాటిల్ బృందం, కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి వీ సోమన్నతో కలిసి తెలంగాణలోని జనగాం జిల్లాలోని పాలకుర్తి గ్రామాన్ని సందర్శించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ బృందం పాలకుర్తిలో తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన పాల్కురికి సోమనాథ స్మృతి వనం మరియు ఇతర నిర్మాణాలను పరిశీలించనుంది . ఆ తర్వాత బసవన్న లింగైక్య స్థలమైన కూడల సంగమం, సోమనాథుని జన్మస్థలం పాలకుర్తి క్షేత్రాలవలె కల్య ప్రాంతాన్ని కూడా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ఈ బృందం ముఖ్యమంత్రి సిద్ధరామయ్యతో చర్చించి ప్రణాళికను రూపొందించనుంది. మహంతేష్ వెంట మారన్న, సాహితీ పాలనేత్ర, పరమశివయ్య ఉన్నారు. పాలకుర్తి సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణతో మాగడి పట్టణానికి చెందిన జర్నలిస్టు మారన్న దొడ్డబణగరే ఈ సమాచారాన్ని పంచుకున్నారు.

# దాతృత్వం చాటుకున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

- వరద బాధితుల కోసం నెల వేతనం విరాళం అందజేతా




వరంగల్ సిటీ, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :బీఆర్ఎస్ పార్ల మెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తన దాతృత్వాన్ని మరోసారి చాటుకున్నారు. ఎంపీ రవిచంద్ర సోమ, మంగళవారాలు రెండు రోజులు ఖమ్మం మున్నేరు వరద బాధితులకు కొండంత అండగా నిలిచారు. వరద ముంపునకు గురై తీవ్రంగా నష్టపోయిన, పుట్టెడు దుఃఖంతో ఉన్న వారిని ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశానుసారం తన ఒక నెల జీతాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ఎంపీ వద్దిరాజు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఇతర ప్రజాప్రతినిధులు, సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తులు వరద బాధితులకు అండగా నిలవాలని కోరారు.

# పంతిని గ్రామంలో ముళ్ళ చెట్లను తీసి రోడ్డుకు అడ్డంగా వస్తున్న వరదను తొలగించిన అధికారులు.




హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి):హనుమకొండ జిల్లా అయినవోలు మండలం పంతిని గ్రామంలో వరంగల్ నుండి ఖమ్మం వెళ్లే రహదారికి అడ్డంగా వస్తున్న వరదని తొల గించుట కొరకు బుధవారం ఎమ్మార్వో విక్రమ్ కుమార్ , ఆర్ఐ, ఇరిగేషన్ డి ఈ , ఏఈ పంతిని& అయినవోలు మండలం గ్రామ ప్రత్యేక అధికారి ఎంపీడీవో పులి వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శి మాలతి పర్యవేక్షించి కాలువకు అడ్డంగా ఉన్న ముళ్ళ చెట్లు అప్పటికప్పుడు జెసిబి ని మాట్లాడి తొలగించడం జరిగింది.

# చికిత్స పొందుతూ కూలీ మృతి

బచ్చన్నపేట,సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):తేలుకాటుతో చికిత్స పొందుతూ ఓ కూలీ మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం సలాక్ పూర్లో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొడవటూర్ గ్రామానికి చెందిన దండుగుల లావణ్య రోజువారిగా మంగళవారం కూలీకి సలాక్పూర్లో కామెడీ జీవరెడ్డి రైతు వ్యవసాయ భూమిలో కంది చేనులో కలుపు తీయడానికి తోటీ కూలీలతో కలిసి వెళ్లింది. కలుపుతీస్తుండగా కాలుకి తేలు కుట్టినదని, తోటి కూలీలకు చెప్పగా వెంటనే మద్దూరు ఏరియా ఆసుపత్రి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున ఆమె మృతి చెందారు. మృతురాలు భర్త దుండుగుల మహిపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# అదనపు కలెక్టర్ డిపిఓలను కలిసిన టిఎన్జీఓస్ యూనియన్ నాయకులు





ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్(ప్రజా జ్యోతి):ములుగు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా అదనపు బాధ్యతలు స్వీకరించిన జిల్లా పరిషత్ సిఈఓ ఎం.సంపత్ రావును అదేవిధంగా ములుగు జిల్లా పంచాయతీ అధికారిగా భాధ్యతలు చేపట్టిన ఓ.దేవ రాజును టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు ఆధ్వర్యంలో టిఎన్జీఓస్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారిని వేర్వేరుగా శాలువాలతో సత్కరించడం జరిగింది. అనంతరం జిల్లా అధికారులు మాట్లాడుతూ.. ములుగు జిల్లా అభివృద్ధిలో ఉద్యోగస్తులంతా భాగస్వాములు కావాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య,వైస్ ప్రెసిడెంట్స్ ఎ.కుమార స్వామి,గద్దం రమాదేవి, ఏటూరునాగారం యూనిట్ అధ్యక్షుడు ఎం.అనిల్ కుమార్, ములుగు సిటీ యూనిట్ కార్యదర్శి ప్రదీప్, జాయింట్ సెక్రటరీ టి. ఈశ్వర్,స్పోర్ట్స్ సెక్రెటరీ,ఎ. రాంగోపాల్,జాయింట్ సెక్రటరీ ఎం.రమే ష్,కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్, శ్రీవాణి,బి.శ్రావ్య,నిరంజన్ రెడ్డి,నర్సయ్య,పరంసింగ్, కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ఆర్ అధినేత.



రాయపర్తి మండలం సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి.:రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలో మృతుల కుటుంబాలను బుధవారం పరామర్శించి సహాయం చేసిన ఎస్ .ఆర్. ఆర్ ఇన్ఫ్రా సంస్థ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఇటీవల తిరుమలాయపల్లి గ్రామంలో డెంగీ జ్వరంతో బాధపడుతూ మృతి చెందిన చిక్కుడు ఎల్లయ్య గురించి ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు , తెలియపరచగా స్వయంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వచ్చి వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించి50 కేజీల బియ్యం ,15 కేజీల నూనె అందజేసి, తదుపరి ఏమైనా సహాయం అవసరమైతే నన్ను సంప్రదించవలసిందిగా వారి యొక్క కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. అలాగే మచ్చ రామమ్మ కుటుంబ సభ్యులకు కూడా 50 కేజీల బియ్యం 15 కేజీల నూనెను అందజేసి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ సభ్యులు మరియు తిరుమల యపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం నరోత్తం రెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి ,వశపాక ఎల్లయ్య, సీనియర్ నాయకులు జినుగు సోమిరెడ్డి, గుడి రామచంద్రారెడ్డి ,బొమ్మెర శంకరయ్య మెరుగు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



హనుమకొండ,కమలాపూర్ సెప్టెంబర్ 04( ప్రజాజ్యోతి): ఈరోజు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మౌటం. రమేష్ బాబు( మాజీ ఉపసర్పంచ్), వెలిశెట్టి. చంద్రయ్య గారు, వంగ పెల్లికి చెందిన పంజాల సారయ్య (మాజీ సర్పంచ్) గారికి సంబంధించిన(CMRF) ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన హుజరాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి శ్రీ ఒడితల ప్రణవ్ బాబు, ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి ఓబిసి కోఆర్డినేటర్ తౌటం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు కొండ తిరుపతి గౌడ్, విజ్జిగిరి దేవేందర్, గూడెపు మొగిలయ్య ఎండి అంజాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగి మరణం



మహబూబాబాద్ జిల్లా గూడూరు, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) :గూడూరు మండలం బొద్దుగొండ గ్రామ పంచాయతీకి చెందిన గుగులోత్ రమేష్ నాయక్ నిన్న రాత్రి తెల్లవరు జామున గుండె పోటుతో మరణించారు ఇతను పోస్టల్ డిపార్ట్ మెంట్ లో ఉద్యోగ రీత్యా కొనసాగిస్తున్నారు ఇతనికి. భార్య,ముగ్గురు కుమారులు ఉన్నారు .

## పున:నిర్మాణమైన హైలెవెల్ వంతెనను ప్రారంభించిన ఎమ్మెల్యే



టేకుమట్లసెప్టెంబర్04 ప్రజాజ్యోతిన్యూస్: టేకుమట్లరాఘవరెడ్డిపేట గ్రామాలమధ్య చలివాగుపై పున: నిర్మాణమైన హైలెవెల్ వంతెననుబుధ వారం రోజునభూపాలపల్లి జిల్లాకలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి నియోజకవర్గఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావుకొబ్బరికాయకొట్టి ప్రారంభించారు. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూగత ఏడాదిజులైలోకురిసిన భారీ వర్షాలకు చలివాగుపైవంతెన పిల్లర్లుకుంగిస్లాబు కొట్టుకపోయింది .సంబంధిత అధికారులతో ఎస్టిమేషన్ వేసి ప్రతిపాదనసుపంపగా రూ.4.70 కోట్లతో యుద్ధప్రతిపాదికన వంతెనపునర్నిర్మాణ పనులనుచేపట్టినట్టు ఎమ్మెల్యేతెలిపారు.అతితక్కువ సమయంలోనేవంతెన నిర్మాణంపూర్తిచేసిన గుత్తేదారు శ్రీ వెంకటేశ్వర కన్స్ట్రక్షన్స్ కు ఎమ్మెల్యే ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈవంతెన అందుబాటులోకి రావడంతోవాగు అవతలిగ్రామాలకు మార్గం సుగమం అయినట్లు తెలిపారు.నిత్యం మండలకేంద్రానికి వాగవతలిగ్రామాల ప్రజలకుబిర్జి నిర్మాణంలోకి వచ్చినందుకు ఎమ్మెల్యేకుప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుకోటగిరి సతీష్ గౌడ్,మాజీ జెడ్పిటిసిపులి తిరుపతిరెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాలరవీందర్ తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, జిల్లాయువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండశ్రీకాంత్, జిల్లానాయకులుకత్తి సంపత్,కోయల చిరంజీవి,సట్ల కొమురయ్య, ఎండికమరోద్దీన్, గట్టయ్య,సంపత్ రావు, దసారపు సదానందం,మాదం కొమురయ్య,మోతే రాజమౌళి,శాస్త్రాల కిరణ్, క్రాంతి,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం షాట్ ఫిలిం పార్ట్ 3 చిత్రీకరణ



జనగామ సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి ):- కల్చరల్ క్రియేటివ్ ఛానల్ జనగామ(సిసిసి జనగామ) జనగామ యూట్యూబ్ ఛానల్ లో ముదురు మొగుడు ముద్దుల పెళ్ళాం పార్ట్ 3 షాట్ ఫిలిం బుధవారం జనగామ జిల్లా పరిసర ప్రాంతాలలో చిత్రీకరణ చేశారు. ఒక మధ్యతరగతి కుటుంబంలో అమ్మాయి వివాహం కోసం తల్లిదండ్రులు పడే ఆరాటం పార్ట్3 ఈ షాట్ ఫిలింలో చిత్రీకరణ చేశారు. కథా రచన దర్శకత్వం విలేజీ శ్రీను, డిఒపి,ఎడిటింగ్ శ్రీకాంత్ నాయక్, కెమెరా అసిస్టెంట్ భాను, నిర్మాతలు జి.కృష్ణ,నటినటులు యూట్యూబ్ నటినటులు విలేజీ శ్రీను, ప్రియా శర్మ, జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి,కొట్టె శ్రీలత,లగిశెట్టి ప్రభాకర్, గొలుసుల ఎల్లయ్య, చిలుమోజు దక్షిణామూర్తి, మల్యాల జనార్ధన చారి, అయిలా శంకర్, సంగొజు సాయికుమార్, అంబాల శ్రీనివాసగౌడ్ తదితరులు నటించారు. కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి చక్కని సందేశాన్ని ఇచ్చారు.ఈ ఛానల్ లో తొలిసారిగా విడుదల చేసిన ఈ షాట్ ఫిలిం పార్ట్ 1,2 కు విశేషమైన ఆదరణ స్పందన వస్తుందని, అలాగే ఈ పార్ట్ 3 ను కూడా అందరు వీక్షించాలని, లైక్,కామెంట్,షేర్ చేయాలని,తప్పకుండా ఛానల్ ను సబ్స్క్రయిబ్ చేసుకోవాలని కార్యనిర్వాహకులు జి.కృష్ణ కోరారు.

# ప్రజలు లేని, ప్రజా వేదిక,

## అసంతృప్తిగా ప్రజా వేదిక సమావేశం,

శాయంపేట సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి : మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో పణిచంద్ర అధ్యక్షతన నిర్వహించిన 15వ,విడత జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిఆర్డిఓ నాగపద్మజ హాజరయ్యారు. మండలంలోని 24 గ్రామాల్లో గత ఆరు రోజుల నుండి డిఆర్పిఎస్, ఎస్ఆర్పీలు ఇంటింటికి తిరిగి ఉపాధి హామీ పనులపై, నర్సరీలపై సమస్యలను తనిఖీ రిజిస్టర్ లో నమోదు చేసారు. ఈ సమావేశంలో అధికారులకు వెల్లడించారు.పంచాయతీ సెక్రటరీలు,ఫీల్డ్ అసిస్టెంట్ లు అసమర్థత పాలనతో గ్రామంలో సగం మొక్కలు నాశనం అయినట్లు, గుర్తించారు. చనిపోయిన మొక్కల ప్లేస్ లో రిప్లేస్మెంట్ చేయకపోవడం లేదు, ముఖ్యంగా ఫీల్డ్ అసిస్టెంట్లు చేసిన పొరపాట్ల వల్ల ఉపాధి హామీ పనులు చేయని వారికి కూడా డబ్బులు వారి ఖాతాలో జమ అయినట్లు గుర్తించారు. ఉపాధి హామీ మస్టర్ లో పనిచేయని వారికి కూడా హాజరు వేసినట్లు గుర్తించారు, అదేవిధంగా కొలతలు సరిగా లేకపోవడం పనిచేసిన వారి ఖాతాల్లో డబ్బులు జమ కాకపోవడం , నర్సరీ మొక్కలని పంపిణీ చేసిన మొక్కలని ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయకపోవడాన్ని గుర్తించారు. ప్రతి గ్రామ పంచాయతీలో తాత్కాలికంగా కేవలం సోషల్ ఆడిట్ కోసం రిజిస్టర్లను తయారు చేసుకున్నట్లు గుర్తించామని సమావేశంలో వెల్లడించారు. అనంతరం డి ఆర్డిఓ నాగ పద్మజ మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారి సమయపాలన పాటించాలని అన్నారు, ప్లాంటేషన్లో మిగిలిన మొక్కలను రెండు రోజుల్లో నాటాలని అన్నారు. ఉపాధి హామీ పనిచేయని వారికి వచ్చిన డబ్బులను రికవరీ చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ప్రతి పని వద్ద సూచిక




బోర్డులను పెట్టాలన్నారు. ఆసక్తి గల రైతులకు మునగ మొక్కలను అందించాలన్నారు. గ్రామపంచాయతీలో పనికి సంబంధించి రిజిస్టర్ లను మెంటెనెన్స్ చేయాలన్నారు. ప్రతి గ్రామంలో ప్లాంటేషన్ 90 శాతం ఉండాలని సూచించారు. రెండు రోజుల్లో పూర్తిచేయాలని హెచ్చరించారు. ఏపీవో కి ప్రతి గ్రామాన్ని సందర్శించి పనులను పూర్తి దశలో ఉండేటట్లు చూడాలని సూచించారు. ప్రజా వేదిక కు ప్రజలు ఎవరు కూడా హాజరు కాకపోవడంతో అధికారులతోనే అసంతృప్తిగా సమావేశం నిర్వహించినట్లు ప్రజలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి హాజరు కాని మండల గ్రామ ప్రజలు, అధికారుల సమక్షంలోనే ప్రజా వేదిక నిర్వహించినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఆడిట్ ఎస్టిఎం సాయి జ్ఞానేందర్, డిఆర్పిఎస్ నాగరాజు,రజిత, ప్లాంటేషన్ మేనేజర్స్ నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసు, శ్రీధర్ రావు, సాగరిక గ్రామపంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు

## ఇచ్చిన అప్పు చెల్లించాలంటూ ఇంటి ముందు మహిళ నిరసన

### - 10 లక్షలు తీసుకొని 10 సంవత్సరాలుగా ఇబ్బంది పెడుతుంది

### - బాధిత మహిళ కొత్తింటి పద్మ



హన్మకొండ, సెప్టెంబర్04( ప్రజా జ్యోతి): ఇచ్చిన అప్పు తిరిగి చెల్లించాలని ఇంటి ముందు మహిళ నిరసనకు దిగిన సంఘటన హనుమకొండ లష్కర్ బజార్లో చోటుచేసుకుంది. నిరసన చేస్తున్న మహిళా తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ కు చెందిన కొత్తింటి పద్మ లష్కర్ బజార్ కి చెందిన ధని యాల సునీత కు పది సంవత్సరాల కింద 10 లక్షల రూపా యలు వేరే వారి దగ్గర తీసుకొని అప్పుగా ఇచ్చింది. తిరిగి డబ్బులు చెల్లించాలని పదేపదే కోరిన వాయిదాలు పెడుతూ ఇబ్బందులకు గురి చేయడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను కలిసి వినతిపత్రం అందించి సమస్య వివరించగా సిపి హనుమకొండ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ సతీష్ కు కేసును పరిశీలించాలని అప్పగించారని తెలిపారు. అనంతరం హన్మకొండ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ మాట్లాడిన తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తను అప్పుగా తెచ్చి పది లక్షలు ఇచ్చానని ఆ అప్పు చెల్లించేందుకు తన సొంత భూమిని సైతం అమ్ముకున్నట్లు సదర్ మహిళా కన్నీటి పర్యంతమయ్యారు. తనకు న్యాయం జరిగేంత వరకు ఇంటి ముందు నుండి కదిలేది లేదని భీష్మించు కూర్చున్నారు.

## రైతులు వ్యవసాయ భూములకు వెళ్లే రోడ్డును మరమ్మతులు చేయాలి



సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శిమారేపల్లి మల్లేష్.

టేకుమట్లసెప్టెంబర్ 04 ప్రజాజ్యోతిన్యూస్: మండలంలోని అంకుషాపూర్, సోమనపల్లి గ్రామాల రైతులునిత్యంవారి వ్యవసాయ భూములకు వెళ్లే నడిమిబాట,కొడిశాల్ల బాట అధ్వానంగా తయారయ్యాయని అట్టి దారులను పునరుద్ధరణ చేయుటకు నిధులు కేటాయించాలని బుధవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు కు సిపిఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శిమారపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అనంతరంఆయన మాట్లాడుతూనిత్యంరైతులువారిపంట పొలాలకుమందు బస్తాలుఎరువులను తరలించడం మరియు వివిధవ్యవసాయ ఉత్పత్తులనురవాణా చేయడంకోసంసరైన దారిలేకనానాఅవస్థలు పడుతున్నారని ఆవేదనవ్యక్తంచేశారు. ఈరెండుదారులు వర్షాకాలంకావడం వల్ల గుంతలమయం అయ్యాయని,ఎడ్ల బండ్లుకూడావెళ్లలేక అవస్థలుపడుతూ ప్రయాణాలు చేస్తున్నారని,ప్రమాదాలు జరిగి కొంతమందిగాయపడ్డ సందర్భాలుకూడా ఉన్నాయనిగుర్తు చేశారు.ఈ రెండు దారులను పునరుద్ధరణ చేయుటకు నిధులు కేటాయించి మరమ్మతులు చేయగలరని వారు కోరినారు.ఈ కార్యక్రమంలోజిల్లా కమిటీసభ్యులు కాసరవేని కుమార్, ఏఐఎస్ఏ జిల్లాఇంచార్జి చెరిపెల్లి విజయ్,మండల కార్యదర్శి ఆకునూరి జగన్ తదితరులు పాల్గొన్నారు..

## పాఠశాలను సందర్శించిన డిఈఓ వి. రాజేశ్వర్



కేసముద్రం, సెప్టెంబర్ 04( ప్రజాజ్యోతి) : ఇటీవల వరదలలో దెబ్బతిన్నటువంటి పాఠశాలలను సందర్శించేటువంటి క్రమంలో భాగంగా బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేసముద్రం స్టేషన్ ను జిల్లా విద్యాశాఖ అధికారి వి. రాజేశ్వర్ సందర్శించడ%శీ% జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రహరీ గోడ పూర్తిగా కూలిపోయిన విషయాన్ని, తరగతి గదుల్లో మోకాళ్ళ లోతుల్లో వరద నీరు ప్రవహించి విద్యార్థుల పుస్తకాలు, మరియు దాదాపు నాలుగు క్వింటాల తడిసిన మధ్యాహ్న భోజన బియ్యాన్ని పరిశీలించడం జరిగింది, అదేవిధంగా పూర్తిగా నీరు నిల్వ ఉండి బురదమయంగా తయారైనటువంటి పాఠశాల మైదానాన్ని, విద్యుత్తు సప్లై లేనటువంటి తరగతి గదులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మురికి నీరు లేకుండా తరగతి గదులను గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో శుభ్రం చేయించుకుని యధావిధిగా పాఠశాల నడపాలని డీఈవో ప్రధానోపాధ్యాయులు బి రాజు కు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ సి జి ఈ మందుల శ్రీరాములు, జి శ్రీనివాస్, ముదిగిరి సదయ్య తదితరులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు,గాలి వాన వల్ల నష్ట పోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వము వెంటనే న్యాయం చేయాలి



గంగారం సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి) :వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వలన గంగారం మండలంలోని పలు గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి, వారం రోజులుగా బస్ సర్వీస్ కూడా రద్దు అయ్యింది కోమాట్లగూడెం, బావు రుగొండ , చింతగూడెం, పెద్ద ఎల్లాపురం కామరం మర్రిగూడెం దుబ్బ గూడం గ్రామలో వందల ఎకరాలలో మొక్కజొన్న, వరి పంట చేతికి రాకముందే భారీ వర్షాలకు నేల పాలు అయ్యింది ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మండల అధికారులు బాధితుల కోసం సర్వే చేసి వెంటనే న్యాయం చేయాలి అని బీజేపీ మండల అధ్యక్షుడు జనగాం వెంకన్న కోరారు ఇల్లు, గోడలు కూలుతున్న కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని, వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి జాగ్రత్తా అవసరం అని కోరారుఈ కార్యక్రమంలో మండల బిజెవైయం అధ్యక్షుడు కొండూరి, సంతోష్ బీజేవైఎం జనరల్ సెక్రటరీ దిలీప్ జాడి తదితరులు పాల్గొన్నారు .

## అకాల మృతి చెందిన కార్యకర్తకు నివాళు లర్పించి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) : మండలంలోని రామవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బొమ్మెరబోయిన యాదగిరి బుధ వారం అకాలమరణం చెందగా మ ండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు యాదగిరి భౌతిక దే హానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అందరి సహ కా రంతో ఆర్థిక సహాయం అందించ చారు. వారికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పెంతాల సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షు డు బాల్నె మహేందర్ గౌడ్, సీనియర్ నాయకులు బొమ్మగాని విక్ర మ్ గౌడ్, నక్క యాకస్వామి, బాల్నె కుమార్ గౌడ్, ఎడవెల్లి సోమశేఖ ర్, మహిళా అధ్యక్షురాలు హైమ, వెంకట్రామ్ నాయక్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలి.




వెంకటాపురం సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో బుధవారం వంకా.రాములు అధ్యక్షతన సమావేశం జరిగింది,ఈ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల.వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ..తుఫాను ప్రభావం వల్ల వర్షాలు అధికంగా కురవడంతో మండల వ్యాప్తంగా రైతులకు పంట నష్టం వాటిల్లిందని,నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో విషజ్వరాలు సంభవించినందున అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు.వర్షాలు అధికంగా కురవడంతో మండలంలో రోడ్లు పాడైపోయినందున వాటిని పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు.మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ప్రభుత్వ అధికారులు సర్వేలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు తయారు చేసి పంపాలని తెలిపారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సాంబశివ, గ్యానం.వాసు,మండల కార్యదర్శి కుమ్మరి. శ్రీను, ఆదినారాయణ,చారి, నాగేశ్వరరావు,సత్యం, మాణిక్యం, పోశాలు,ఇర్ప. శ్రీను,రాము,ప్రసాద్,విజయ్, బాబురావు,తదితరులు పాల్గొన్నారు.

# కేసముద్రంవిలేజ్ పెద్ద చెరువు కట్టకు పెద్ద ప్రమాదమే తప్పింది





### గుర్తించిన స్థానికులు.. అధికారులు మొరంతో మరమ్మత్తులు

కేసముద్రం, సెప్టెంబర్ 04( ప్రజాజ్యోతి) : కేసముద్రం విలేజ్ పెద్ద చెరువు కట్ట దర్గా సమీపంలో కట్టకు ఇరువైపులా భారీ వృక్షాలు ఉండడంతో నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు భారీ వరద ప్రభావం చెరువులోకి చేరడంతో చెరువు నిండకుండలా ఉండడంతో కట్టకు ఇరువైపుల భారీ వృక్షాలు అలల తాకిడికి చెట్టు వేర్లతో సహా పెకిలి చెరువులోకి కుంగడంతో కట్ట మట్టి జారీ కోతకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని సమాచారం తెలుసుకున్న స్థానిక ఎమ్మార్వో తాళ్లూరి దామోదర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, కముటం శ్రీనివాస్, నీలం దుర్గేష్ ఘటన స్థలానికి వెళ్లి సందర్శించి కట్టకు ఎలాంటి ప్రమాదం జరగకుండా తక్షణమే మొరం తెప్పించి పెకిలిన కట్ట ప్రదేశంలో మొరంతో పూడ్చి ప్రమాదం జరగకుండా నివారించడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల అభీష్టం మేరకే అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తాం

### 31 వేల కోట్ల రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే రికార్డు

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో : ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి



కొడకండ్ల / జనగామ, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, ప్రజల అభీష్టం మేరకే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలానికి చెందిన 81 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 81 లక్షల 9 వేల 396 రూపాయల విలువగల చెక్కులను మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులను చేపడతామని, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ నినాదం అని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల అభీష్టం మేరకే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని తెలిపారు. వ్యవసాయం దండగ కాదు పండుగ అని రాష్ట్ర ప్రభుత్వం నిరూపిస్తున్నదని వెల్లడించారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని అన్నారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా రెండు లక్షల రూపాయల లోపు రైతు రుణమాఫీ జరిగిందని తెలిపారు. తెలంగాణలో 31 వేల కోట్ల రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే రికార్డు అని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఏ రాష్ట్రం కూడా ఇంతవరకు ఇన్ని వేలకోట్ల రూపాయలను రైతుల కోసం కేటాయించలేదన్నారు. ఇది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే సాధ్యం అయిందని అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టం వాటిల్లిన రైతులకు త్వరలోనే వ్యవసాయ అధికారులతో విచారణ జరిపించి పంట నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు భరోసా ఇచ్చారు. వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తూ, అభివృద్ధి పనులను చేపడుతూ అర్హులందరికీ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం




గార్ల,సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి) :గార్ల మండలం కోట్య నాయక్ తండాలో ఉచిత వైద్య విబిరం నిర్వహించిన నోడల్ వైద్య అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్....! వర్షాభావ పరిస్థితుల వల్ల సీజనల్ వ్యాధులు , విష జ్వరాలు , నొప్పులతో బాధపడుతున్న 80 మందికి ప్రజలు వైద్య శిబిరానికి హాజరైన సద్వినియోగం చేసుకున్న తండా ప్రజలు.... డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతు ఈ వర్షాభావ పరిస్థితుల వల్ల జ్వరాల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ ఆరోగ్య జాగ్రతలు పాటించాలని సూచించారు, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఇంటి చుట్టుపక్కల నిటి నిల్వలు లేకుండ శుభ్రంగా ఉంచాలని, కాచి చల్లార్చిన నీటిని, వేడి ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యంపిడివో మంగమ్మ, ఎ మం ఓ అజాద్ చంద్రశేఖర్ , హెచ్ మం రామచంద్రు, ఎఎస్ఒ సురేష్ డాక్టర్ అనిత, పంచాయతీ సెక్రటరీ రమేష్ , ఎ ఎన్ యం లు జోష్న, ఇంద్రజ, ఆశాలు మీరా, నిరోశా తదితరులు పాల్గొన్నారు .

# ఆదుకుంటాం.. అధైర్య పడొద్దు.

## చెరువు గండ్ల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి
## భారీ నష్టాన్ని మిగిల్చిన ప్రకృతి విపత్తు
## మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి మురళి నాయక్





కేసముద్రం, సెప్టెంబర్ 04( ప్రజాజ్యోతి) : ఆదుకుంటాం..ఆ ధైర్య పడొద్దని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.ప్రకృతి విపత్తు తీవ్ర నష్టాన్నిమిగిల్చిందనీ,రైతులు,ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని,నష్టపోయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని,కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో వరద ప్రవాహానికి రెండు చెరువు కట్టలు తెగిపోవడంతో ఉప్పరపల్లి ఊర చెరువునుసందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు భారీ నష్టాన్ని చవి చూశారనీ,తక్షణమే ఎకరానికి రూ.10 వేలు ప్రభుత్వం మంజూరు చేస్తుందని,రైతులెవ్వరు అధైర్య పడవద్దని కోరారు.ఈ నష్టాన్ని అంచనా వేసి నివేదిక ఇవ్వాలని,అలాగే చెరువు గండికి మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసీసీ సభ్యులు దస్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారువెంకన్న,చిలువేరు సమ్మయ్య గౌడ్,ముదిగిరి సాంబయ్య,బట్టు శ్రీనివాస్,నూకల వెంకన్న,కట్ల పాపయ్య,మెట్టు రవీందర్,మద్ది శ్రీనివాస్,అరిగె విజేందర్,పబ్బతి సారంగం, తండసంపత్,చాగంటి రాములు,పరిపూ ర్ణాచారి,ఉప్పలయ్య, నాగేంద్ర బాబు,ప్రభాకర్, మరియు అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,యూత్ నాయకులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు దుప్పట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ యువ నాయకులు ఆంగోత్ సురేష్



సిరోల్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)..సిరోలు మండల కేంద్రంలోని మోదుగడ్డ దుబ్బ గడ్డ తండాలలో ఇటీవల వర్షాలు బీభత్సం వల్ల నష్టపోయిన బాధితులకు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు బుధవారం కాంగ్రెస్ యువజన నాయకులు ఆంగోత్ సురేష్ దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆరు మాట్లాడుతూ వరదలు బీభత్సం సృష్టించడంతో తెలంగాణ రాష్ట్రాన్ని అతలకుతలం చేసిన ఈ వర్షాల విపత్తు వలన పొలాలు రోడ్లు ఇండ్లు ప్రధాన వ్యవస్థ డోర్నకల్ నియోజకవర్గంలో ఈ గ్రామాల్లో వర్షాలతో ఇల్లు,పంట పొలాల్లో ఇసుకమేటలు వేయడం వల్ల పంటలు పండించుకోవడానికి మరియు వర్షాలతో శిథిలమైన ఇంట్లో ఉండడం చాలా ఇబ్బందికరమైన పరిస్థి తులు ఉన్నాయని అన్నారు మోదుగడ్డ దుబ్బగడ్డ తండా గ్రామంలో 90 మంది బాధితులకు దుప్పట్లను అందజేసినామని తెలిపారు. ఎవరు కూడా అధైర్య పడకూడదని ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇలాంటి సంఘటనలు రావడం చాలా దురదృష్టకరమనివరదల్లో సర్వం కోల్పోయి సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను అందర్నీ ఆదుకోవడం మనందరి బాధ్యత అన్నారు. రూపాయి రూపాయి పోగు చేసుకుని కొనుక్కున్న వస్తువులన్నీ కళ్ళముందే నీటిపాలు అయ్యాయని వరద బాధితుల మాటలు వింటుంటే గుండె తరుక్కుపోతుంది అని, బాధితులతో కలిసి మాట్లాడి వారిని ఓదార్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరిని ఆదుకుంటుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ సింగ్,జిల్లా పరిషత్ సీఈఓ, నర్మదా, సీరోల్ తాసిల్దార్ శ్రీలత, కాలం రవీందర్ రెడ్డి, డాక్టర్ బత్తుల శ్రీనివాస్,తాళ్లూరి హనుమ,కాసం శేఖర్,అంగోతు వెంకన్న,బోడ రమేష్,బుడిగం లక్ష్మి నారాయణ,బానోతు రాము, గోవిందు వెంకన్న,నాగేశ్వరావు,అశోక్ నాయక్, గుగులోతు వెంకన్న,హుస్సేన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే ఆదర్శంగా నిలుస్తున్న ప్రధానోపాధ్యాయురాలు






టేకుమట్ల సెప్టెంబర్ 04 ప్రజాజ్యోతి న్యూస్ : మండలంలోని రాఘవరెడ్డిపేట ఉన్నతపాఠశాలకు ఇటీవలపదోన్నతి పైవచ్చినగెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు జి.పద్మ పాఠశాల విద్యార్థులసంఖ్య పెంచడానికిపక్కనే ఉన్న గ్రామాలైన ఆరెపల్లి, దుబ్యాల,మందలోరిపల్లి గుమ్మడవెల్లి నుండి విద్యార్థుల తల్లితండ్రులతో మాట్లాడి ఒప్పించి పాఠశాలకుపిల్లలను తీసుకురావడం జరిగింది.విద్యార్థుల సంఖ్యఈవిద్యా సంవత్సరంపెం చారు.అలాగే దుబ్యాల,మందలోరిపల్లి విద్యార్థులకుతన సొంతఖర్చులతోబస్ పాసులను ఇప్పించారు.అంతే కాకుండా గుమ్మడవెల్లికి బస్ సౌకర్యం లేనందువల్ల తనసొంతవాహనం కారులోప్రతిరోజు ఉదయం, సాయంత్రం తీసుకురావడం జరుగుతుందన్నారు ప్రధానోపాధ్యాయురాలు పిల్లప్రయాణ ఖర్చుసొంతంగా పెట్టుకోవడంపట్ల ప్రధానోపాధ్యాయురాలు పద్మ ప్రభుత్వ పాఠశాలలోనే ఆదర్శంగానిలిచారని పిల్లలతల్లిదండ్రులు ఆనందంవ్యక్తం చేశారు.

## పార్టీ సభ్యత్వాలు అధికంగా నమోదు చేయాలి.



### - కార్యకర్తలకు పిలుపునిచ్చిన బిజెపి నాయకులు.

వెంకటాపురం సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలం భారతీయ జనతా పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర పార్టీల పిలుపుమేరకు బుధవారం మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అంకాల.దుర్గ నివాసంలో మండల ప్రధాన కార్యదర్శి సాధనపల్లి.విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మరికాల మాజీ ఎంపిటిసి లక్ష్మీశేఖర్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో 75 లక్షల సభ్యత్వాలు లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర పార్టీ పనిచేస్తుం దని,అదేవిధంగా నియోజకవర్గంలో 20వేల సభ్యత్వాలు నమోదు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాలలో సభ్యత నమోదు కార్యక్రమం జరుగుతుందని,సభ్యత్వ నమోదుకు 88002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యులుగా చేరి మీ డేటాను ఫోన్ ద్వారా నమోదు చేసుకోవాల్సి ఉంటుందని అన్నారు.స్మార్ట్ ఫోన్ ద్వారా ఆన్లైన్లో ఫొటోలు సెండ్ చేస్తే వెంటనే సభ్యత కార్డు వస్తుందని తెలిపారు.ప్రతీ నాయకుడు,కార్యకర్త,50 నుండి100 మంది వరకు సభ్యులను చేర్పించవలసి ఉంటుం దని, అలాంటివారు క్రియాశీల సభ్యులుగా కొనసాగే అవకాశం ఉన్నదని అన్నారు.మొబైల్ ఫోన్ లేని వారిని కూడా ఆన్లైన్లో సభ్యులుగా చేర్చే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ చేసే అభివృద్ధిని చూసి చాలామంది.సభ్యులుగా చేరే అవకాశం ఉన్నదని, తప్పనిసరిగా ప్రతి ఒక్కరు అధిక మొత్తంలో సభ్యత్వం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు తోట.సతీష్,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు కోకిల.శ్రీను,ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు మట్టి.రమేష్,ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుంజ.నరేంద్ర,శ్రీ కిషన్,చక్రి,రాజు మండల ఉపాధ్యక్షులు చిట్టెం. ఈశ్వరరావు మాటూరు.ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెంకట్రావు ఆకస్మిక పర్యటన.



వెంకటాపురం సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి) :ములుగు జిల్లా వెం కటాపురం మండలంలో బుధవారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం. వెంకట్రావు ఆర్ అండ్ బి ఉన్నతాధికారులతో కలిసి పర్యటించారు. వెంకటాపురం నుండి ఎదిర వరకు గల రోడ్డు అధ్వానంగా గుంతలమయమై ప్రయాణికులు నరకయాతన పడుతున్నరని,రోడ్డు పను లను త్వరితగతిన పూర్తి చేసే విధంగా అధికారులను ఆదేశించా రు.ఇసుక లారీలకు ప్రత్యేక పార్కింగ్ పాయింట్ ఉండే విధంగా కలెక్టర్ తో మాట్లాడుతామని అన్నారు.మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ మంజూరీ కొరకు కృషి చేస్తామని తెలిపారు.ఈ పర్యటనలో ప్రభుత్వ ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం.సునీల్ బాబు,మాజీ ఎంపీటీసీలు సీతాదేవి,రవి,పార్టీ నాయ కులు రమేష్,మురళి తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**- ఉప్పేడువీరాపురం సెక్రటరీ రాజు.**



వెంకటాపురం సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి) :ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బుధవారం గ్రామపంచాయతీ సెక్రటరీ రాజు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రెండు రోజులపాటు ఈదురుగాలులతో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉన్నందున ఉప్పెడు వీరాపురం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు.అదే విధంగా ఎవరూ చేపల వేటకు వెళ్లొద్దని, శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండొద్దని,పశువుల కాపరులు, రైతులు,పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ రెండు రోజులపాటు ముప్పు ప్రాంతంలో ఉన్న వెంగళ రా వుపేట,కోయబెస్త గూడెం,టేకులబోర్, తురసవానిగూడెం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు.అదేవిధంగా గోదావరి,వాగుల పరిసర ప్రాంతాలకు వెళ్ళద్దని హెచ్చరిస్తూ ఉప్పెడు వీరాపురం పంచాయితీ గ్రామాలలో మైకు ద్వారా ప్రజలకు తెలియజేశారు.

# వరద బాధితులను తక్షణమే ఆర్థిక సాయం అందించాలి



లికేసముద్రం, సెప్టెంబర్ 04( ప్రజాజ్యోతి):ఇటీవల కురిసిన భారీ వర్షానికి భారీ విధ్వంసానికి గురైన రైతులు చిరు వ్యాపారులు నిరుపేదల గృహములు కూలి తీవ్ర స్థాయిలో నష్టపోయారని నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించి రైతులను ఆదుకోవాలని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గాంతివెంకటరెడ్డిఅన్నారు. బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ జీవనోపాధి కోసం చిరు వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారస్తులు చాలా పెద్ద మొత్తంలో నష్టపోయి వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని వాళ్ల కు టుంబ భార్య పిల్లల్ని పోషించుకోలేక దయానీయ పరిస్థితిలో ఉన్నారని వెంటనే వారికి తక్షణ ఆర్థిక సహాయం అందించి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని తెలిపారు. నిరుపేదల ఇల్లు నేలమట్టమైన వారికి ఇందిరమ్మ ఇండ్లు శాంక్షన్ చేసి పక్కా ఇల్లు నిర్మించాలని కోరుతున్నాం అన్నారు. వరదలో కొట్టుకుపోయి మరణించిన వారికి తక్షణమే వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించాలని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వరద తాకిడి గురైన ప్రాంతాలు ఉన్నతాధికారులతో పర్యవేక్షణ చేసి మళ్లీ ఇలాంటి విపత్తు జరగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అతి ముఖ్యంగా రైతుల యొక్క పత్తి పంట పూత దశలో ఖాతా దశలో పూర్తిగా నేలమట్టమై నష్టపోయిన వారికి వెంటనే రైతులందరికీ పంట నష్టపరిహారం చెల్లించాలని అదే క్రమంలో రైతులందరికీ కూడా పంట సహాయం కింద రైతుబంధు కూడా వెంటనే ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.

# మొక్కుబడిగా విధులకు హాజరు...ఎప్పుడు హాస్పిటల్ లో కనపడని వైద్యాధికారి....?

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 04(ప్రజాజ్యోతి) :మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ వైద్యాలయంలో విధులకు గైర్హాజరు అవుతూ యదావిధిగా రిజిస్టర్ లో రోజు హాజరవుతున్నట్లు చూపించి అప్పుడప్పుడు వీఐపీ లేక జిల్లా అదికారులు,రిపోర్టర్ లు వచ్చినప్పుడు అప్పటికప్పుడు ప్రత్యక్షమవుతుంది ఓ వైద్యాధికారి.ఆవిడ ఓ జిల్లా వైద్యాధికారి గత 2-3 నెలలుగా ఆ వైధ్యాధికారిని ఒక విషయంపై సంప్రదించుదామని హాస్పిటల్ చుట్టూ తిరిగిన ఏ రోజు కనిపించదు ఈ అధికారి.ఆ అధికారి గురించి అడిగినప్పుడు ఇప్పుడే బయటకు వెళ్ళింది, లంచ్ కి వెళ్ళింది అనే సమాధానమే తప్ప ఎప్పుడు కనిపించింది లేదు.అసలు ఈ అధికారి ఉద్యోగం చేస్తుందా...? లేదా మొక్కుబడిగా వచ్చి పోతుందా.... వీరిపై చర్యలు తీసుకోనే అదికారులు ఎవరు..? ఇప్పటికైన జిల్లా కలెక్టరు స్పందించి సదరు అధికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు....




# వరద బాధితులకు అండగా ఉంటా

## రైల్వే అండర్ బ్రిడ్జిని హై లెవెల్ బ్రిడ్జికి కృషి చేస్తా

## వరదలతో నష్టపోయిన వ్యాపారులకు 10,000 ఆర్థిక సహాయం






కేసముద్రం, సెప్టెంబర్ 04( ప్రజాజ్యోతి):కేసముద్రం మండల కేంద్రంలోమూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల కారణంగా మును పెన్నడూ లేని విధంగా వరద ప్రభావం ఎక్కువై ఇళ్లలోకి నీళు రావడంతో స్థానిక ప్రజలు కట్టు బట్టలతో చిన్నపిల్లలతో రాత్రి మొత్తం ఇళ్ల నుంచి బయటకు వచ్చి రాత్రంతా బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతుల పెట్టుకొని నరకయాతన అనుభవించారు. మహబూబాబాద్ శాసనసభ్యులు బుధవారం వరద ప్రాంతాలను పర్యటించి ప్రతి ఒక్క ఇంటింటికి తిరిగి గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యల మేరకు గట్టి నిర్ణయం తీసుకున్నారు. బాధితులకు ఆస్తి నష్టం కూడా జరిగిందని గుర్తించారు. వర్తకులకు వ్యాపారులకు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి సూచన మేరకు ఆర్థికంగా నష్టపోయిన ప్రజలకు పదివేల ఆర్థిక సహాయం అందిస్తామని మాట ఇచ్చారు అలాగే ప్రజలకు ఇలాంటిది మళ్లీ మళ్లీ పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు అలాగే గత ప్రభుత్వం పాలనలో అమరవీల స్థూపం వద్ద బ్రిడ్జి హై లెవెల్ గా కట్టకుండా చిన్నగా మోరిలాగా కట్టారని అదేవిధంగా నాలాకు ఆనుకొని ఉన్న స్థలాన్ని కొంతమంది ఆక్రమించుకోవడంతో చిన్నగా కావడం జరిగిందని అన్నారు. వెంటనే అధికారులతో మాట్లాడి స్థానికంగా ఉన్న ఎమ్మార్వో దామోదర్ తో మాట్లాడి వెంటనే ఆ మోరిని క్లీన్ చేసి వరద నీరు సజావుగా వెళ్లేలా కాలువను పూడిక తీయాలని సూచించారు. అదేవిధంగా లచ్చిరాం తండాకు చెందిన ఒక ట్రాన్స్ఫారం రోడ్డు కిందికి అనుకొని ఉండగా అది ప్రమాదకరంగా ఉండడంతో చిన్న పిల్లలకు మూగజీవులకు తాగుతుందని స్థానికంగా ఉన్న ఏఈ తో మాట్లాడి ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ ని పైకి పెంచి అమర్చాలని సూచించారు. మరియు చెరువులే కాదు చిన్న చిన్న స్థలాలను కూడా కబ్జా చేసి మోరీలను చిన్నగా చేయడం జరిగిందని రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యని శాశ్వతంగా ఉండేలా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, తరాల వీరేష్ యాదవ్, చిలివేరు సమ్మయ్య గౌడ్, బట్ట శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు,వ్యాపారం సంఘాలు స్థానిక ప్రజలు ఉన్నారు.

# పంటల పరిశీలన.

వెంకటాపురం సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి) : ములుగు జిల్లా వెంకటాపురం మండలం బర్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చిరుతపల్లి గ్రామంలో బుధవారం జిల్లా వ్యవసాయాధికారి సురేష్ పర్యటించి పంటల నమోదును పరిశీలించారు.ఈ మధ్య కురిసిన అధిక వర్షాలకు పంటల ప్రస్తుత పరిస్థితుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ముంజ. మహేష్,వ్యవసాయ విస్తరణాధికారులు జి.శ్యామ్,జె.ప్రియాంక,రైతులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

-కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఎన్రోల్ సభ్యులు డాక్టర్ కడారి శ్రీనివాస్ యాదవ్

-పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ ఇంటిని కూడా పరిశుభ్రంగా చేసుకోవాలి

-ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలి



సంగెం,సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి):ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఎన్రోల్ సభ్యులు డాక్టర్ కడారి శ్రీనివాస్ యాదవ్ సూచించారు.బుధవారం రోజున సంగెం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ..ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ,ఇంటిని కూడా పరిశుభ్రం చేసుకోవాలన్నారు.బయట పెట్టే తొట్టిలో నీరు నిల్వ ఉండరాదని,ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. తాగునీటిని వేడి చేసి,చల్లార్చి,తాగాలని తెలిపారు.బయట ఫాస్ట్ ఫుడ్ తినే అలవాటును చాలా తగ్గించుకోవాలని తెలిపారు.ఎప్పటికప్పుడు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలి అని,లేని యెడల అనారోగ్యం చోటుచేసుకునే అవకాశం ఉందని తెలిపారు.వేడిగా ఉండే ఆహారాన్ని మాత్రమే భుజించడం వల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని తెలిపారు. సాధ్యమై నంత వరకు ఇంటిలోని ఆహారాన్ని మాత్రమే తినేలా అందరూ అలవాటు చేసుకోవాలని తెలిపారు.వర్షాకాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు ప్రభలుతాయని,ప్రజలు ముందస్తుగా జాగ్రత్తలు పాటించాలని,వైద్యుల యొక్క సలహా సూచనలు తప్పక చేయాలని తెలిపారు.దోమల నివారణ పై దోమతెరలు వాడుట, వేపాకు పొగను వేసుకొనుట లాంటివి చేసినప్పుడు అనారోగ్యాలు దరిదాపున చేరవు అని తెలిపారు.ఇప్పటికే తాము పలు గ్రామాలలోని వార్డులలో పారిశుధ్యం పైన ప్రత్యేక దృష్టిని సాధించడం జరిగిందని తెలిపారు.ఏ వార్డులోనైనా సరే చెత్తాచెదారం ఉన్న యెడల గ్రామ పంచాయితీ కార్యాలయమునకు సమాచారాన్ని అందించిన,తక్షణమే చర్యలు తీసుకోబడునని తెలిపారు. వాంతుల వల్ల కలిగే ప్రాణనష్టాన్ని ఆపుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఓఆర్ఎస్ ను తప్పక సేవించాలని నీళ్ల విరోచనాలు మటుమాయం అవుతాయని తెలిపారు. విరోచనాలు మొదలైన వెంటనే ఓఆర్ఎస్ ను సాగించాలని తెలిపారు. కుటుంబంలోని చిన్నపిల్లల పట్ల తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులు ప్రత్యేకమైన శ్రద్ధను తప్పక కనబరచాలని తెలిపారు. కావున ప్రజలు అనారోగ్యం వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ,ప్రభుత్వ ఆసుపత్రులలోనూ విరి వెంటనే వైద్య చికిత్సలు పొందాలని కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ఎన్రోల్ సభ్యులు డాక్టర్ కడారి శ్రీనివాస్ యాదవ్ సూచించారు


# భారీ వర్షాల వలన ప్రజల అప్రమత్తంగా ఉండాలి



## డిఎస్పి తిరుపతిరావు

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని, మహబూబాబాద్ డిఎస్పి తిరుపతి రావు బుధవారం సాయంత్రం గంగారం మండలంలో భారీగా ప్రవహిస్తున్న కోమట్లగూడెం చెరువు మత్తడి వద్ద ఏర్పాటుచేసిన భద్రత చర్యలను పరిశీలించడం జరిగింది. వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో దాటే ప్రయత్నం చేయవద్దని, గ్రామాలలో శిధిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండవద్దని, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక పోలీసుల కు సమాచారం ఇచ్చినట్లయితే మీకు తక్షణ సహాయం లభిస్తుందని, దయచేసి అత్యవసర పరిస్థితి తప్పితే బయటకు రావద్దని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూర్ సిఐ బాబురావు గారు, గంగారం ఎస్సై రవికుమార్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మలో పాల్గొన్న కోటగిరి



టేకుమట్ల సెప్టెంబర్ 4 ప్రజాజ్యోతిన్యూస్ : కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామానికిచెందినప్రజా పోలీస్ డిఎస్పీపిం గిల్ప్రశాంత్ రెడ్డి,ప్రముఖ వ్యాపారవేత్తలు ప్రవీణ్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి వారి తండ్రిపింగిలి జగన్మోహన్ రెడ్డి ఇటీవలఅనారోగ్యంతో మృతిచెందగా బుధవారంరోజున దశదినకర్మ కార్యక్రమానికి టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు కోటగిరిసతీష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులతో కలిసిజగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి నివాళులుఅర్పించి ప్రగాఢసానుభూతి తెలియజేశారు.వారివెంట మండల కాంగ్రెస్ పార్టీప్రధాన కార్యదర్శి మాదం కొమురయ్య,దసారపు సదానందం, కొయ్యల చిరంజీవి గౌడ్,వంగనరేష్,శాస్త్రాలకిరణ్,నేరెళ్లరామకృష్ణగౌడ్, కొయ్యలచందు, ఉడతలపెల్లి జగన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన మాజీ ఎంపీ.



దామెర, సెప్టెంబర్ 04, ప్రజా జ్యోతి.:మహబూబాబాద్ మాజీ ఎంపీ ప్రో.సీతారాం నాయక్ బుధవారం దామెర మండలంలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. బ్రెన్ స్ట్రోక్ మరియు గుండె జబ్బులతో బాధపడుతున్న దామెర మండలానికి చెందిన కదం రవి, ప్రమాదంలో గాయపడిన నగేష్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థికసహాయం అందజేశారు. అదే విధంగా ల్యాదేళ్ళ గ్రామానికి చెందిన దండ్రే శ్రీనివాస్ తండ్రి కట్టయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమాల్లో పాల్గొని సేవలందించిన ప్రతి వాలంటీర్ కు అండగా ఉంటామని అన్నారు. ఆయన వెంట ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డా. ఆర్.ప్రవీణ్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు వీడ్కోలు పలికిన గ్రామస్తులు.



హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి) : భీమదేవరపల్లి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పలువురు ఉపాధ్యాయులకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా గ్రామస్తులు తోటి ఉపాధ్యాయులు ఘనంగా వీడ్కోలు పలికారు.బుధవారం మండలంలోని ముస్తఫాపూర్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలో భాగంగా, ప్రమోషన్ లో భాగంగా ఇక్కడ పని చేసినటువంటి ఎన్ తిరుపతి ఎస్జీటీ నుండి స్కూల్ అసిస్టెంట్ గా ప్రమోషన్ పొందడం జరిగింది.అలాగే సంతోష , చంద్రమౌళి బదిలిపై వేరే పాఠశాలలకు వెళ్లనైనది ఇట్టి కార్యక్రమం పురస్కరించుకొని పిల్లలు ఉపాధ్యాయులకు శాలువాలు మేమంటలతో ఘనంగా సత్కారించారు . ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రాజేందర్ రెడ్డి, ఉపాధ్యాయురాలు శ్యామల , గ్రామానికి సంబంధించిన మండల కాంగ్రెస్ నాయకులు మాదుగుల సంపత్ కుమార్, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల ఏర్పాటును పరిశీలించిన ఎంపీడీవో.





హన్మకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 04, ప్రజాజ్యోతి.: పరకాల మండలం పరిధిలోని కామారెడ్డి పల్లి, అలియాబాద్ గ్రామాలలో పాఠశాలలో పోలింగ్ కేంద్రాల వసతులను పరిశీలించిన ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు సంబందిత ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. కామారెడ్డి పల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో గ్రామస్తులకు నిర్వహించిన పరీక్షలు వారికి ఇస్తున్న మందుల వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ సూపర్వైజర్ నాగరాజు శర్మ , హెల్త్ అస్టెంట్ శ్రీధర్, ఆశాలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా నువ్వు బాబు గారి కొడుకువా: పదిలింగుండయ్య

**120 కుటుంబాలకు నిత్యవసరకు సరుకులు పంపిణీ: తాళ్లూరి గంగాధర్**

**ధైర్యంగా ఉండండి నేనున్న: అధైర్య పడకండి**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటది....**



డోర్నకల్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)..మహబూబాద్ జిల్లా డోర్నకల్ మండల కేంద్రంలోని ములకలపల్లి గ్రామంలో అకాల వర్షానికి కురిసిన వర్షాల కారణంగా ఎన్నడూ కన్నీ విన్నీ ఎరుగని రీతిలో ఆకేరువాగు ఉధృతంగా ప్రవహించి గ్రామాన్ని అతలాకుతలం చేసి 120 కుటుంబాలు నిరాశయులై సర్వం కోల్పోయేలా చేసింది వారికి ధైర్యంగా నేనున్నా మీరు అధైర్య పడకండి అంటూ తాళ్లూరి గంగాధర్ మానవతా హృదయం చాటి 120 కుటుంబాలకి నిత్యవసర సరుకులు తాళ్లూరి బాబు యూత్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తండ్రి తాళ్లూరి బాబు జ్ఞాపకార్థంగా నిరంతరం కష్టాల్లో ఉన్న ప్రజలకు నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. నాన్నగారి ప్రజా ఆదరణ హైదరాబాదులో ఉన్న నన్ను ఇక్కడికి తీసుకు వచ్చిందని వారు తెలిపారు, వారి యొక్క ఆశయాలు కొనసాగించడానికి ప్రజల కోసం ఎంతటికైనా పోరాడుతానని పేర్కొన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన నాన్నగారు మళ్లీ వచ్చినట్టు ఉందయ్యా అంటే చాలా ఆనందంగా ఉందన్నారు. ఆకేరు ప్రవాహానికి ధ్వంసమైన రోడ్డు వ్యవసాయ పంటలను పరిశీలించి నష్టపరిహారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే పరిశీలిస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో డోర్నకల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డీఎస్ జగదీష్, డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ జువ్వజీ రాంప్రసాద్, యడమకంటి రవి, తాళ్లూరి హనుమ, కాసం శేఖర్, మంద రామారావు, ఆంగోత్ వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ యువ నాయకులు అభి, బత్తుల రాజు, వంశీ, తదితరులు పాల్గొన్నారు..

# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్ ప్రావీణ్య...






## ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలి..

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

హన్మకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 04, ప్రజాజ్యోతి.: గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో గణేష్ ఉత్సవాల నేపథ్యంలో రెవెన్యూ, పోలీస్,అగ్నిమాపక మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్యుత్తు, సాగునీటిపారుదల, మైనింగ్, మత్స్య, ఆర్ అండ్ బి, ఇతర శాఖల అధికారులతో పాటు గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులతో ఏర్పాట్లు,నిమజ్జనానికి సంబంధించిన అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గణేష్ ఉత్సవాల ఏర్పాట్లు, వివిధ శాఖల సమన్వయంతో నిమజ్జనానికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో పాటు గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గణేష్ ఉత్సవాల ఏర్పాట్లు, నిర్వహణపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నిమజ్జనం ప్రాంతాలలో ఒక్కో ప్రాంతంలో సీనియర్ జిల్లా అధికారితో పాటు మరొక అధికారిని నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఉత్సవ కమిటీల ప్రతినిధులకు సూచించారు. ఈ సమావేశంలో వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కలిసి గణేష్ ఉత్సవాల కు విజయవంతంగా పనిచేద్దామన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని వరంగల్,హనుమకొండ, కాజీపేట ప్రాంతాలలో తాగునీరు, తదితర ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ జిల్లా పరిధిలో సాగునీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో 8 చెరువుల వద్ద, అదేవిధంగా మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో 14 చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లు చేస్తున్నట్లు సాగునీటిపారుదల, మున్సిపల్ అధికారులు వెల్లడించారు. గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ సరఫరాను చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని విద్యుత్ శాఖ అధికారులు వెల్లడించారు. మండపాలకు అందించే విద్యుత్ సౌకర్యానికి ఎలాంటి రుసుము వసూలు చేయవద్దని ఆదేశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నిమజ్జన ప్రాంతాల వద్ద వైద్య ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని డిఎంహెచ్ఓ లలితా దేవి తెలిపారు. అన్ని అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రశాంతంగా నిమజ్జన ఏర్పాట్లను చేస్తామని హనుమకొండ ఆర్డిఓ వెంకటేష్ అన్నారు. పరకాల పరిధిలో ఐదు నిమజ్జన పాయింట్లు ఉన్నాయని ఆర్డీఓ డాక్టర్ నారాయణ పేర్కొన్నారు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ నిమజ్జనానికి సంబంధించి శోభాయాత్ర గురించి తమకు ముందస్తు సమాచారం అందించాలని, అందుకు తగిన బందోబస్తు ఏర్పాట్లను చేసేందుకు వీలుంటుందని అన్నారు. నిమజ్జనం చేసే చెరువుల వద్ద అధికారులు బారికేడింగ్ ఏర్పాటుచేయాలన్నారు. పోలీస్ బందోబస్తు ఏర్పాట్ల గురించి హనుమకొండ, కాజీపేట ఏసీపీలు దేవేందర్ రెడ్డి, తిరుమల్ తెలిపారుఈ సమావేశంలో డిఆర్ఓ వై.వి గణేష్, ఆయా శాఖల ఉన్నతాధికారులు, గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణం చేపట్టండి

## మంత్రికి విన్నపం చేసిన తండావాసులు.

హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి ): భీమదేవరపల్లి రోడ్డు నిర్మాణం చేపట్టి ఆదుకోవాలని హుస్నాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్ర రవాణా రోడ్డు శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ముత్తారం తండా వాసులు విన్నపం చేశారు. ముత్తారం గ్రామపంచాయతీ పరిధిలోని బంజార తండా నివాసులం, తండాకు సహజమైన మట్టి రహదారి మాత్రమే ఉన్నదనీ,తండాకు రావడానికి మధ్యలో చెరువుకు గల కట్ట పైనుండి రెండు మత్తడిలను దాటి రావాలన్నారు.ప్రతి సంవత్సరం వర్షకాలంలో తండాకు గల మట్టి రోడ్ గండ్లు పడి తీవ్ర ఇబ్బందులు పడుచున్నామని, ప్రజాప్రతినిధులకు, అధికారులకు విన్నవించుకున్నా తాత్కాలిక మరమ్మతు చేస్తున్నార ని తెలిపారు.కానీ శాశ్వత రహదారి నిర్మాణం చేయటంలేదన్నారు .తండా వాళ్ళు పాడి ఆవుల ద్వారా రోజు ఆరు వందల లీటర్ల పైగా పాలను డైరికి పోస్తున్నారు, గత వారం రోజులుగా వర్షం పడుతున్న వానలకు



రోడ్డుకు గండ్లు పడి పాల వ్యాను రాక, పాల రవాణాకి తీవ్ర ఆటంకం కలిగి రైతులు చాలా నష్టపోయినారు,కావున మా యందు దయతలంచి మా తండాకు రోడ్డు నిర్మాణంతో పాటు రెండు మత్తడిలకు కల్వర్ట్ నిర్మాణం చేసి మా తండా ప్రజలకు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్తారం తండా ప్రజలు ప్రో.జి. వీరన్న నాయక్, కొర్ర లక్ష్మాన్ నాయక్, కొర్ర దేవుసింగ్, కొర్ర సంపత్, కొర్ర తిరుపతి నాయక్, కొర్ర శ్రీనివాస్, గుగులోత్ బాలు నాయక్, కొర్ర పాపయ్య నాయక్ తో పాటు గ్రామ ప్రజలు ఉన్నారు.

# గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే..

**పలు సమస్యలను ఎమ్మెల్యేకు విన్నవించిన విద్యార్థులు.**
**విద్యార్థులను ఉపాధ్యాయులు కన్నబిడ్డలగా చూసుకోవాలి..**
**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**







హన్మకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 04, ప్రజాజ్యోతి.:మల్లక్కపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. బుధవారం పరకాల మండలం మల్లక్కపేట సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాలను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్, ఆర్వో మినరల్ ప్లాంట్ ను పరిశీలించారు. విద్యార్థులకు పెట్టే భోజనాన్ని పరిశీలించి తరగతి గదులు సందర్శించి విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.హాస్టల్ లో జనరేటర్ లేక కరెంటు పోయినప్పుడల్ల ఇబ్బంది పడుతున్నామని,భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వర్షం పడితే బురదమయ అవుతుందని తరచూ పాములు వస్తున్నాయని మినరల్ వాటర్ ప్లాంట్ సరిగా పనిచేయడం లేదని విద్యార్థినిలు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కళాశాల ప్రాంగణం, భోజన ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, తద్వారా విద్యార్థులను అనారోగ్య బారిన పడకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

# అధైర్య పడకండి పంట నష్టం చెల్లిస్తాం కలెక్టర్ అద్వైత్ సింగ్

**అంటువ్యాధులు విషజరాలు ప్రబలకుండా వైద్య శిబిరం ఏర్పాట్లు**
**ప్రతి ఇంటికి వెళ్లి సర్వే సిద్ధం చేయండి**
**ఖమ్మం రహదారిని రెండు రోజుల్లో పూర్తి చేయాలి: కలెక్టర్**



మహబూబాద్ జిల్లాలోని సిరోలు మండలం, దుబ్బతండ, మోదు గులగూడెం, డోర్నకల్ మండలం ములకలపల్లి,లో భారీ వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న, ప్రాంతాలు ,ములకలపల్లి లోని 120 కుటుంబాలను దుబ్బగడ్డ తండా,45 కుటుంబాలను మోదు గుగడ్డ తండా (40) కుటుం బాలను ప్రతి ఇంటింటికి తిరిగి సం దర్శించి దుప్పట్లు పంపిణీ చేశా రు,ములకలపల్లి-తిరుమలా య పాలెం, ములకలపల్లి -ఖమ్మం రోడ్లను త్వరి త్వరగా, మరమ్మత్తులు చే యాలని అధికారులకు ఆదేశించారు.ప్రతి ఇంటింటికి తిరిగి సర్వే నిర్వ హించి నివేదికలు సిద్ధం చేయాలని, గృహాల యొక్క స్థితిగతులు, తెలు సుకొని నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు,గ్రామాలలో పక్కాగా సాని టేషన్ నిర్వహించి అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు,ప్రతి ఇంటిలోని వ్యక్తులను వైద్య పరీక్షలు నిర్వహించాలని వారికి కావలసిన మందులు పంపిణీ చేయాలని, ప్రస్తు తం వారు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు,గృహాలలో తడిసిన సర్టిఫికెట్స్, పట్టేదారు పాస్బుక్కులు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, తదితర సర్టిఫికెట్స్ కోల్పోయిన వారి వివరాలు సేకరించి చర్యలు తీసుకోవాలని సంబంధిత రెవెన్యూ అ ధికారులను ఆదేశించారు,రోడ్లు, భవనాలు, చెరువులు, కుంటలు, వాగు లు, పశువుల ప్రాణనాష్టం, పంటల నష్టం, ఆస్తి నష్టం వివరాలు సేకరిం చుటకు ప్రత్యేక అధికారులను నియమించి,వెంటనే సర్వే పూర్తి చేయాల ని, అట్టి నివేదికను ప్రభుత్వానికి అందజేసి వారికి కావాల్సిన సౌకర్యాల ను కల్పించుటకు చర్యలు తీసుకోవాలని, సంబంధిత సిబ్బందిని వారు ఆదేశించారు,రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపినందున, జిల్లాలోని అధికారులు అందరూ కార్య స్థానం వదిలి వెళ్ళుటకు అనుమ తి లేదని, సెలవులో ఉన్న అందరూ సిబ్బంది విధులకు హాజరై, వర్షాలు వరద బాధితులకు సహాయం అందించాలని ఆయన సూచించారు, ముఖ్యమంత్రి గారు సూచించిన ప్రకారంగా జిల్లాలో ప్రతి మండలానికి అధికారూలు,ప్రత్యేక బృందాలను నియమించమని, వారు వరద బాధిత ప్రాంతాలలో పర్యటన చేస్తూ విధులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్యం, మౌలి క వసతులు కల్పన, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు,ఈ కార్యక్రమంలో డోర్నకల్, సీరోలు, మండల ప్రత్యేక అధికారులు జెడ్పి సీఈవో నర్మదా, వెల్ఫేర్ అధికారిని వరలక్ష్మి, ఏడి ఎస్ఎల్ఆర్ నరసింహమూర్తి, తహసిల్దార్స్ కృష్ణవేణి, శారద, ఎంపీడీవో శ్రీనివాసరావు, పాల్గొన్నరు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి**



**బచ్చన్నపేట సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి అన్నారు. మండలంలోని గంగాపురం గ్రామం లో యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ మాజీ ప్రధాన కార్యదర్శి బంధారం క్రాంతి సోదరుడు బంధారం భాస్కర్ అనారోగ్యం తో మరణించగా విషయం తెలుసుకున్న మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి వెంటనే విషయాన్ని డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి తెలియజేయగా వారి కుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి పరామర్శించారు తక్షణమే బాధిత కుటుంబానికి పది వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖా అద్యక్షులు నర్సింహులు ,మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# అధికార దుర్వినియోగం చేస్తున్న జిల్లా కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తరువాయి భాగం.!

**-మొదటిపేజీ తరువాయి**

ఉద్యోగులు చర్చించుకోవడం ఇప్పుడు ఉద్యోగుల్లో హాట్ టాపిక్ గా మారింది.ఇతనికి తోడుగా ఇంకొక అధికారి కూడా వేధింపులకు గురిచేస్తున్నారని సమీకృత కార్యాలయంలో ఏ శాఖ కార్యాలయం వెళ్లినా అదే గుస గుస,ఇతను కూడా ఖమ్మం నుంచి వచ్చినట్లు అసలు వీరికి మా జిల్లాలో ఏం హక్కు ఉందని మా ఉద్యోగుల పైనే ఇంత జులుం చలాయించాల్సిన అవసరమేంటని,తోటి ఉద్యోగులు ఎవరికి చెప్పుకోవాలో తమ వేదన అర్థం కాని దీన పరిస్థితి,కలెక్టర్ కార్యాలయంలో వివిధ రకాల పనులన్నిటినీ చూసే ఒక సీనియర్ సహాయకులు, విఆర్ఎ లకు,సంబంధించి తన వాళ్ళకి కావాల్సిన ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ గా నియామకం కోసం ఒక్కొక్కరు తను అడిగినట్లు సంచి ముట్టచెప్పినట్లు సమాచారం.ఇంతా జరుగుతున్నా,చోద్యాలు చూస్తున్నా పెద్ద అధికారులు,తనకి సంబంధం లేని సబ్జెక్టు కూడా తను చెప్పినట్లే చేయాలి అని వినికిడి,వీరు చేసే పనులు మహబూబాబాద్ జిల్లా ప్రజలకు ఎలాంటి ఉపయోగకరంగా ఉంటాయో తెలియదు కానీ,జిల్లా సమీకృత కార్యాలయంలో పని చేసే ఉద్యోగులకి మాత్రం తన ప్రతాపం ఏంటో చూపిస్తున్నాడు.తను చెప్పినట్లే అందరూ వినాలి,లేకపోతే ఆ అధికారి తన ఈగో తృప్తి చెందే వరకు అవమాన పరుస్తూనే ఉంటాడని విశ్వశనీయ సమాచారం.అలానే కాకుండా ఇంకొక శాఖలో పనిచేస్తున్న ఒక అధికారి,తన మాట వినకపోతే భూతులు తిడుతున్నాడని సమీకృత కార్యాలయంలో ఉద్యోగులు చర్చించుకోవడం ఉద్యోగుల పట్ల తీవ్ర దుమారం రేపుతుంది.ఉద్యోగులకు ఇన్ని వేధింపులు జరుగుతున్నా కూడా జిల్లా కలెక్టర్ స్పందించకపోవడం ఏంటి అనే ప్రశ్న మహబూబాబాద్ జిల్లాలోని ప్రజలందరినీ కలిచివేస్తుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోకపోతే ఏకంగా జిల్లా కలెక్టర్ పై ఫిర్యాదు చేయుటకు కొంత మంది సమీకృత కార్యాలయ ఉద్యోగులు మహిళలు పురుషులు సిద్ధంగా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం.అతి త్వరలో ఓ జిల్లా ఉన్నతాధికారిపై కొంతమంది కింది స్థాయి ఉద్యోగులు సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.....

తరువాయి భాగం వచ్చే శీర్షికలో.....!

# కరుడుగట్టిన పేదరికం.. ఆమె పరుగును ఆపలేక పోయింది..

**పర్వతగిరి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి)**

ఆ అమ్మాయికి పరుగు తప్ప మరోటి తెలియదు. కానీ, మానసిక లోపం ఆమెకు శాపమైంది. చిన్నప్పటి నుంచే అవమానాలు ఎదుర్కొంది. మరోవైపు, కడు పేదరికం, రైతు కూలీలైన తల్లిదండ్రులు పని చేస్తే గానీ పూటగడవని నేపథ్యం. కానీ, ఇవేవీ ఆమె పరుగును ఆపలేక పోయాయి. ఆ అమ్మాయే జీవాంజి దీప్తి అడుగడుగునా అవమానాలు, సమస్యలు, కష్టాలను అధిగ మించిన దీప్తి అథ్లెటిక్స్లో అత్యున్నత శిఖరాలకు చేరుకుంది. ఈ ఏడాది 400 మీటర్ల రేసులో వరల్డ్ చాంపియన్ గా నిలవడమే

కాకుండా పారాలింపిక్ పతక కలను సాకారం చేసుకుని మరో మెట్టెక్కింది మన పరుగుల రాణి దీప్తి.

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి నిరుపేద కుటుంబంలో జన్మించింది. తల్లిదండ్రులు రైతు కూలీలు. తండ్రి యాదగిరి, తల్లి ధనలక్ష్మి. కూలి పనిచేస్తే గానీ ఇళ్లు గడవని పరిస్థితి. దానికితోడు కుమార్తెకు మానసిక ఎదుగుదల సమస్యతో వారు మరింత కుంగిపోయేవారు. మానసిక లోపంతో చిన్నప్పటి నుంచి దీప్తి అవ మానాలే ఎదుర్కొంది.

**ఆమెకు తెలిసిందొక్కటే పరుగు పెట్టడం..**

పాఠ శాలలో పరుగు పందెంలో రాణిస్తున్న . ఆమెను స్కూల్ పీఈటీ ప్రోత్సహిం చాడు. దీప్తి ఆమె సమస్యను అధిగ మించి జిల్లా స్థాయిలో రాణించింది. రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ మీట్ లో ఆమె స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కోచ్ రమేశ్ దృష్టిలో పడటంతో ఆమె కెరీర్ మలుపు తిరిగింది. బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపీచంద్ ఆమెకు ఆర్థిక సహకారం అందించాడు. కోచ్ రమేశ్ శిక్షణలో పారా అథ్లెట్ రాటుదేలిన దీప్తి అంతర్జాతీయ వేదికపై సత్తాచాటుతోంది. 2019లో జరిగిన ఆసియా యూత్ చాంపియన్షిప్లో ఆమె కాంస్య పతకం సాధించింది. ఆ తర్వాతి ఏడాది ఖేలో ఇండియా గేమ్స్ 100 మీటర్లు, 200 మీటర్ల రేసుల్లో స్వర్ణ పతకాలు సాధించింది. గతేడాది ఆసియా క్రీడల్లో ఆమె సంచలనమే చేసింది. 400 మీటర్ల రేసులో ఆసియా రికార్డు(55.07 సెకన్లు)తో బంగారు పతకం సాధించింది. ఇక, ఈ ఏడాది వరల్డ్ చాంపియన్షిప్లోనూ గోల్డ్ మెడల్ సాధించింది. పారిస్లోనూ అదే జోరుతో దీప్తి పతక ప్రదర్శన చేసింది.

**కాంస్య దీప్తి**

**తెలంగాణ అథ్లెట్ టూ.. పారిస్**

పారాలింపిక్స్లో మెడల్ నెగ్గిన తెలంగాణ అథ్లెట్ పారిస్: భారీ ఆశలతో బరిలోకి దిగిన తెలంగాణ స్టార్ అథ్లెట్ జీవాంజీ దీప్తి పారిస్ గడ్డపై కంచుమోత మోగించింది. బరిలోకి దిగిన తొలిసారే పతకంతో మెరిసింది. మంగళవారం జరిగిన విమెన్స్ 400 మీటర్ల టీ20 ఫైనల్లో దీప్తి 55.82 సెకన్లలో రేసును ముగించి మూడో స్థానంలో నిలిచి బ్రాంజ్ మెడల్ను సొంతం చేసుకుంది. ఈ కేటగిరీలో ఇండియాకు ఇదే తొలి పతకం కావడం విశేషం. ఇక మెగా గేమ్స్ అథ్లెటిక్స్ ఇది ఆరో మెడల్ కాగా, ఓవరాల్గా ఇండియా తరఫున 16వ పతకం. బలమైన పోటీదా రులు ఉన్న రేసును నెమ్మదిగా మొదలుపెట్టిన 21 ఏండ్ల దీప్తి తొలి 200 మీటర్లలో నాలుగో ప్లేస్ నిలిచింది. కానీ ప్రత్యర్థుల నుంచి పోటీ ఎక్కువ కావడంతో క్రమంగా తన వేగాన్ని పెంచుకుంటూ రేసు చివర్లో మూడో ప్లేస్ లోకి దూసుకొచ్చింది. ఓవరాల్గా ఉక్రెయిన్ రన్నర్ షూలియర్ (55.06 సెకన్లు), అసెల్ ఆండెర్ (టర్కీ, 55.23 సెకన్లు) వరుసగా గోల్డ్, సిల్వర్ను సొంతం చేసుకున్నారు.

**పరుగుతోనే సమాధానం..**

అథ్లెటిక్స్ అద్భుత ప్రతిభ చూపిస్తున్న దీప్తి ప్రయాణం స్ఫూర్తి దాయకం. వరంగల్ జిల్లాలోని కల్లెడ గ్రామంలో మేధో బలహీన తతో జన్మించిన దీప్తి చిన్నప్పుడు పేదరికం తో పాటు వైకల్యంతోనూ పోరాడింది. తన వయసు అమ్మాయిల మాదిరిగా భావాలను వ్యక్తం చేయలేదు. ఈ కారణంగా తను ఎన్నో వెక్కిరింపులకు గురైంది. వాటికి తన పరు గుతోనే సమాధానం చెప్పింది. 15వ ఏట అథ్లెటిక్స్ లోకి అడుగుపెట్టిన దీప్తి పట్టుదలతో రన్నింగ్ పై అద్భుతమైన పట్టు పెంచుకుంది. కోచ్ రమేశ్ పర్యవేక్షణలో శిక్షణ తీసుకున్న ఈ తెలంగాణ అథ్లెట్ పారా అథ్లెటిక్స్పై స్పష్ట

మైన ముద్ర వేసింది. 2019లో హాంకాంగ్ జరిగిన చాంపియన్షిప్లో కాంస్య పతకం గెలవడంతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చి న దీప్తి ఆ తర్వాత వెనుదిరిగి చూసుకోలేదు. 2020 గువాహటిలో జరిగిన ఖేలో ఇండియా యూత్ గేమ్స్ లో 100మీ, 200 మీటర్లలో గోల్డ్ మెడల్స్ మంచి పేరు తెచ్చుకుంది. 2023 ఆసియా పారా గేమ్స్ ఆసియా గేమ్స్ రికార్డును బద్దలు కొట్టి స్వర్ణం నెగ్గ దంతో గెలిచి ఒక్కసారిగా పారా అథ్లెటిక్స్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. 2024 వరల్డ్ చాంపియన్ షిప్ లో 55.07 సెకన్లతో వరల్డ్ రికార్డుతో బంగారు పతకం సాధించింది. ఇప్పుడు తన తొలి పారాలింపిక్స్లోనే పతకం తెచ్చిన దీప్తికి మంచి భవిష్యత్తు ముందుంది.

కాంస్య పతకం సాధించడం యావత్ ఉమ్మడి వరంగల్ జిల్లా కే గర్వకారణం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు .

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి జీవాంజి నిన్న రాత్రి పారిస్ లో జరిగిన 400 మీటర్ల టీ-20 విభాగం ఫైనల్లో దీప్తి 55.82 సెకన్లలో లక్ష్యాన్ని చేరుకుని మూడో స్థానంలో నిలవడంతో కాంస్య పతకం సాధించి ఒలింపిక్స్ చరిత్రలో పతకం సాధించిన తొలి తెలుగు క్రీడాకారిణిగా తెలంగాణ అథ్లెట్ దీప్తి జీవాంజి చరిత్ర సృష్టించి కాంస్య పతకం సాధించిన సందర్భంగా ఆమెకి









అభినందనలు తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రజా ప్రభుత్వంలో క్రీడలను ప్రోత్సహిస్తూ ముందుకు వెళు తున్నారు. ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ నా వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి ప్యారిస్ లో ఒలంపిక్ అథ్లెట్ లో దీప్తి జీవాంజి మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించడం యావత్ ఉమ్మడి వరంగల్ జిల్లా కే గర్వకారణం అని ఎమ్మెల్యే తెలియజేశారు.

**తల్లి నిన్ను కన్నందుకు నీ తల్లిదండ్రుల జన్మ ధన్యం చేశావు**

ఆడపిల్ల పరుగులు పోటీ అంటేనే ఆలోచించాల్సిన విషయం. సామాన్య మధ్యతరగతి కుటుంబంలో పుట్టి కాళ్లకు షూ లేకుండా పరుగు మొదలు పెట్టి ప్రపంచ స్థాయిలో ఒలంపిక్స్ లో ఆడడం మన గ్రామానికి మన జిల్లాకు మన రాష్ట్రానికి చాలా గర్వకారణం. ఇంట్లో ఆడపిల్ల మండల స్థాయి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయి వరకు వెళ్లే వరకు చాలాఆలోచిస్తాం. కాని చాలా అరుదుగా ప్రపంచ ఒలంపిక్స్ రికార్డు లో మూడో వరుసలో మన గ్రామ బిడ్డ ఉండడం గర్వించదగ్గ విషయం. గ్రేట్ దీప్తి అభినందనల శుభ మందారాలు తల్లి నిన్ను కన్నందుకు నీ తల్లిదండ్రుల జన్మ ధన్యం చేశావు మీ గురువులే మీ మార్గదర్శకాలుగా. మీకు సపోర్ట్ చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు... మీకు మా ప్రత్యేక అభినందనలు. ముదురకోల రమేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు కల్లెడ.